

RNI NO.TGTEL/25/A5224

జోర్దార్

JORDAR TELUGU DAILY ది తెలుగు దినపత్రిక

అవినీతి అంతం - మా పంతం



కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 298 సోమవారం, నవంబర్ 16 2026 , పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

కార్పొరేషన్‌లో ‘త్రిమూర్తుల’ మాయాజాలం.

‘ట్రిపుల్ ఆర్’తో విడదీయలేని ఫెవికాల్ బంధం!

- మిల్లర్లలో గుసగుసలు: జీవోలు, సర్కులర్లను తుంగలో తొక్కి కోట్ల రూపాయల ధాన్యం కట్టబెడుతున్న వైనం



హైదరాబాద్ / కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి):
తెలంగాణ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌లో అక్రమాల పర్వం తారాస్థాయికి చేరింది. కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో దీర్ఘకాలంగా తిష్ట వేసి కూర్చున్న ముగ్గురు కీలక అధికారులతో (‘త్రిమూర్తులు’గా పిలవబడుతున్నవారు), కరీంనగర్ జిల్లాకు చెందిన ‘ట్రిపుల్ ఆర్’ అనే రైస్ మిల్లు యాజమాన్యానికి విడదీయలేని అక్రమ ‘ఫెవికాల్’ బంధం ఉందంటూ రైస్ మిల్లర్ల వర్గాల్లో జోరుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి, సదరు మిల్లుకు కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని అప్పనంగా కట్టబెటరనే ఆరోపణలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

జీవోలు బేఖాతరు.. నిబంధనలకు తూట్లు:
ప్రభుత్వ నిబంధనల ప్రకారం, సిఎంఆర్ బకాయిలు ఉన్న మిల్లు లకు తిరిగి ధాన్యం కేటాయించకూడదు. ఒకవేళ బకాయిలు ఉంటే 25 శాతం పెనాల్టీతో పాటు, టెండర్ ధాన్యానికి సంబంధించి 12 శాతం వడ్డీ (ఇంట్రెస్ట్) వసూలు చేయాల్సి ఉంటుంది. కానీ, ‘ట్రిపుల్ ఆర్’ మిల్లు యాజమాన్యానికి కార్పొరేషన్‌కు కోట్ల రూపాయల మేర సిఎంఆర్ మరియు టెండర్ ధాన్యం బకాయిలు ఉన్నప్పటికీ, అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.ప్రభుత్వ జీవోలు, కార్పొరేషన్ సర్క్యులర్లను పూర్తిగా పక్కన పెట్టి, సదరు మిల్లు కార్యకలాపాలు ఆగకుండా నిరంతరాయంగా ధాన్యం కేటాయింపులు జరుపుతున్నారు.ప్రధాన కార్యాలయంలోని ‘త్రిమూర్తుల’ ఆదేశాలకు తలొగ్గుతూ, కరీంనగర్ జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు సైతం సదరు మిల్లర్‌కు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారనే విమర్శలు జిల్లా వ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి.మిల్లర్ ఇచ్చే ‘నజరానాలకు’ కక్కుర్తి పడి, కార్పొరేషన్ ప్రయోజనాలను పణంగా పెట్టి వ్యవస్థను పక్కదారి పట్టిస్తున్నారని మిల్లర్లు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.

ఒకరు కటకటాల పాలు.. మిగతా ఇద్దరిలో గుబులు:
ఈ ‘త్రిమూర్తుల’ ముఠాలో ఒక కీలక అధికారి ఇటీవల అవినీతి కేసుల్లో చిక్కుకుని కటకటాల పాలయ్యే పరిస్థితి ఏర్పడింది. అదే సమయంలో మిగతా ఇద్దరు అధికారులపై కూడా వేటు పడటం ఖాయమని అంతా భావించారు. అయితే, సరిగ్గా అదే సమయంలో అప్పటి కమిషనర్ బదిలీ కావడంతో ఆ ఇద్దరు అధికారులు తాత్కాలికంగా ఊపిరి పీల్చుకున్నారనే చర్చ కార్పొరేషన్ వర్గాల్లో నడుస్తోంది.

కొత్త కమిషనర్‌పైనే ఆశలన్నీ:
ప్రస్తుతం బాధ్యతలు చేపట్టిన కొత్త సివిల్ సప్లైస్ కమిషనర్ ఈ అక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిజాయితీపరులైన మిల్లర్లు కోరుతున్నారు.ప్రధాన కార్యాలయంలో పాతుకుపోయిన మిగిలిన ఇద్దరు అధికారుల అవినీతి చిట్టాను బయటకు తీసి, వారిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలి.వారిని తక్షణమే ఆ స్థానాల్లోంచి తప్పించి (స్థానచలనం కల్పించి), బకాయిలు ఉన్న ‘ట్రిపుల్ ఆర్’ వంటి మిల్లుల నుండి పెనాల్టీలు, వడ్డీలతో సహా ప్రభుత్వ సొమ్మును రికవరీ చేయాలి.అప్పుడే సివిల్ సప్లైస్ వ్యవస్థ పూర్తిస్థాయిలో ప్రక్షాళన జరుగుతుందని, ప్రభుత్వానికి రావాల్సిన కోట్ల రూపాయల ఆదాయానికి రక్షణ లభిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఏవో నుంచి ఏడీ పదోన్నతుల్లో అక్రమాల ఆరోపణలు..

సీనియారిటీ జాబితాలో చేతివాటం!

50 పోస్టుల భర్తీలో భారీగా వసూళ్లు? ఐదుగురు అధికారుల పేర్లు తొలగించినట్లు ఆరోపణలు..



హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి
రాష్ట్ర వైద్యారోగ్యశాఖలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో) నుంచి అడిషనల్ డైరెక్టర్ (ఏడీ)గా జరిగిన పదోన్నతుల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. గతేడాది మే నెలలో చేపట్టిన 50 పోస్టుల భర్తీలో సీనియారిటీ జాబితాను తారుమారు చేసి అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఇద్దరు ఏడీలు ఈ వ్యవహారంలో చక్రం తిప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ఒక్కో పోస్టుకు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ అధికారి తన పదోన్నతి కోసం ఐదుగురిని సీనియారిటీ జాబితా నుంచి తొలగించేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన అధికారులపై వివిధ అభియోగాలు మోపి జాబితా నుంచి తప్పించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఉద్యోగుల సర్వీస్ రికార్డులు, ఫైళ్ల నిర్వహణలోనూ అక్రమాలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఉద్యోగ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

విద్యాశాఖలో చర్యల తీరు వివాదాస్పదం..

సస్పెన్షన్ వెనుక అసలు కథేంటి?

- ఆరోపణలు ఎదుర్కొన్న ఉపాధ్యాయులకు కొద్దిరోజుల్లోనే ఊరట?
- మారుమూల పాఠశాల నుంచి నివాస ప్రాంతానికి సమీపంలో పోస్టింగ్
- బదిలీలు, పునర్నియామకాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలి



భద్రాద్రి కొత్తగూడెం జోర్దార్ ప్రతినిధి:
జిల్లా విద్యాశాఖలో సిబ్బంది వ్యవహారాలు, బదిలీలు, సస్పెన్షన్లు ఇప్పుడు చర్చకు దారితీస్తున్నాయి. విధుల నిర్వహణలో అవకతవకలు, పాఠశాలల పర్యవేక్షణలో నిర్లక్ష్యం వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఆ చర్యలు ఎంతకాలం కొనసాగుతున్నాయన్నదే ప్రశ్నగా మారింది. ముఖ్యంగా సస్పెన్షన్‌కు గురైన కొందరు ఉపాధ్యాయులు కొద్దిరోజుల్లోనే తిరిగి విధుల్లోకి రావడం, వారికి లభిస్తున్న పోస్టింగులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

చర్యలు ఒకవైపు.. వెసులుబాట్లు మరోవైపు!
ఒక ఉపాధ్యాయుడి వ్యవహారంలో ఆరోపణలు, విచారణ నివేదికలు ఉన్నప్పటికీ తదుపరి తీసుకున్న నిర్ణయాలు వివాదాస్పదంగా మారినట్లు కథనంలో పేర్కొన్నారు. సస్పెన్షన్ తర్వాత తిరిగి విధుల్లోకి తీసుకోవడమే కాకుండా, గతంలో మారుమూల ప్రాంతంలోని పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుడికి నివాస ప్రాంతానికి సమీపంలోని పాఠశాలలో పోస్టింగ్ కల్పించడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సాధారణ బదిలీల కోసం ఎదురుచూస్తున్న ఇతర ఉపాధ్యాయులకు ఈ నిర్ణయాలు అసంతృప్తి కలిగిస్తున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నిబంధనలు అందరికీ ఒకేలా వర్తిస్తున్నాయా?
విద్యాశాఖలో క్రమశిక్షణ చర్యలు తీసుకునేటప్పుడు అనుసరించాల్సిన విధానాలు, విచారణ ప్రక్రియ, పునర్నియామకానికి సంబంధించిన నిబంధనలు పారదర్శకంగా అమలు కావాల్సి ఉంది. అయితే కొందరి విషయంలో వేగంగా నిర్ణయాలు వెలువడుతుండగా, మరికొందరి సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యత్యాసానికి కారణాలేమిటన్నది అధికారులు వివరించాల్సి ఉంది.

రాజకీయ జోక్యంపై అనుమానాలు!
ఉపాధ్యాయుల పోస్టింగులు, బదిలీలు, శాఖాపరమైన నిర్ణయాల్లో సిఫార్సుల ప్రభావం ఉందనే ఆరోపణలు కూడా చర్చకు వస్తున్నాయి. అర్హత, సీనియారిటీ, పరిపాలనా అవసరాల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన చోట ఇతర ప్రభావాలకు తావివ్వకూడదని ఉపాధ్యాయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

సమగ్ర విచారణతోనే వాస్తవాలు వెలుగులోకి!
జిల్లా విద్యాశాఖలో ఇటీవల జరిగిన సస్పెన్షన్లు, పునర్నియామకాలు, పోస్టింగ్‌లపై ఉన్నతాధికారులు ప్రత్యేకంగా పరిశీలించాలి. సంబంధిత ఉత్తర్వులు, విచారణ నివేదికలు, సిఫార్సులు, నిర్ణయాలకు సంబంధించిన ఫైళ్లను పరిశీలించి నిబంధనల ఉల్లంఘన జరిగిందా లేదా తేల్చాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. విద్యార్థుల చదువులు, పాఠశాలల నిర్వహణ కంటే వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రాధాన్యం దక్కకుండా చూడాలని, జిల్లా విద్యాశాఖలో పారదర్శక పాలనకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పంచాయతీ నిధుల చెల్లింపుల్లో గోల్‌మాల్.. కార్యదర్శిపై చర్యలకు డిమాండ్!

- గ్రామసభ తీర్మానం లేకుండానే రూ.3.44 లక్షల చెల్లింపు..
- విచారణ నివేదిక ఆధారంగా కలెక్టర్ షోకాజ్ నోటీసు



పెద్దపల్లి జోర్దార్ ప్రతినిధి: గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం వినియోగించాల్సిన ప్రభుత్వ నిధుల చెల్లింపుల్లో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనుల తుది బిల్లు చెల్లింపుల్లో అక్రమాలు జరిగినట్లు విచారణ నివేదికలో వెల్లడైంది. గ్రామసభ ఆమోదం లేకుండానే రూ.3,44,956లను సర్పంచ్ నక్క రాజేశ్వరి పేరున డ్రా చేసినట్లు అధికారులు గుర్తించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.20 లక్షల అంచనా వ్యయంతో ఉపాధి హామీ పథకం కింద ఖమ్మంపల్లి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు పార్ట్-3 పనులు చేపట్టారు. ఈ పనులకు సంబంధించిన తుది బిల్లు మొత్తాన్ని చెల్లించే క్రమంలో గ్రామసభ నిర్వహించకుండా, గ్రామసభ ఆమోదం పొందకుండా నిధులు డ్రా చేసినట్లు డివిజనల్ పంచాయతీ అధికారి మంథని నిర్వహించిన విచారణలో తేలినట్లు నివేదిక పేర్కొంది. సీసీ రోడ్డు పనితో సంబంధం లేని సర్పంచ్ పేరున ఈ మొత్తం చెల్లించినట్లు వెల్లడించింది.ఈ వ్యవహారంపై ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన సముద్రాల రమేష్ ఫిర్యాదు చేయడంతో అధికారులు విచారణ చేపట్టారు. విచారణ నివేదికను పరిశీలించిన జిల్లా కలెక్టర్ (పంచాయతీ విభాగం) కార్యాలయం అప్పట్లో ఖమ్మంపల్లి పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన ఇస్లావత్ బద్రుకు నవంబర్ 3, 2026న షోకాజ్ నోటీసు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా సర్పంచ్ పేరున నిధులు డ్రా చేసినందుకు ఎందుకు క్రమశిక్షణా చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని, నోటీసు అందిన పది రోజుల్లోగా సంజాయిషీ సమర్పించాలని కలెక్టర్ కార్యాలయం ఆదేశించింది. గడువులోగా వివరణ ఇవ్వకపోతే అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.ప్రభుత్వ నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాల్సిన బాధ్యత కలిగిన అధికారుల వ్యవహారంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేవలం షోకాజ్ నోటీసుతోనే ఈ వ్యవహారాన్ని ముగించకుండా, నిధుల చెల్లింపులపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత కార్యదర్శిని సస్పెండ్ చేయడంతో పాటు నిధుల చెల్లింపులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి వాస్తవాలను బయటపెట్టాలని కోరుతున్నారు.

2లో

సివిల్ సప్లైస్ ప్రక్షాళన వేళ ఆకస్మిక బదిలీ.. స్టీఫెన్ రవీంద్ర మార్క్‌పై సర్వత్రా చర్చ!

అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన అధికారి బాధ్యతలు చేపట్టిన నూతన కమిషనర్ నాగిరెడ్డి.. అదే దూకుడు కొనసాగిస్తారా?



హైదరాబాద్ (జోర్దార్ ప్రతినిధి):
తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ (సివిల్ సప్లైస్) కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి వ్యవస్థను పూర్తిస్థాయిలో గాడిలో పెట్టేందుకు ఐపీఎస్ అధికారి స్టీఫెన్ రవీంద్ర చేసిన కృషి ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అతి తక్కువ కాలంలోనే శాఖలో పేరుకుపోయిన అవినీతి, అక్రమాలపై ఉక్కుపాదం మోపిన ఆయన ఆకస్మిక బదిలీపై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి.

అక్రమార్కులపై ఉక్కుపాదం.. రికవరీలో రికార్డు:
బాధ్యతలు చేపట్టినప్పటి నుండి స్టీఫెన్ రవీంద్ర ఎక్కడా వెనక్కి తగ్గకుండా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారు. కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడిన బడా రైస్ మిల్లర్లు, ప్రభుత్వానికి ఎగవేతదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా, కార్పొరేషన్‌కు రావాల్సిన బకాయిలను రికవరీ చేయడంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా సన్నబియ్యం స్థానంలో దొడ్డు బియ్యం పెట్టి అక్రమాలకు పాల్పడిన మిల్లర్లతో పాటు, వారికి సహకరించిన అధికారులను సైతం జైలుకు పంపించారు. నిజామాబాద్ డీఎస్ఓ సహా పలువురు డీఎంలపై సస్పెన్షన్ వేటు వేసి, శాఖాపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా నిజాయితీగల అధికారిగా ప్రజలు, ప్రజా సంఘాల మన్ననలు పొందారు.

బదిలీ వెనుక గుసగుసలు.. మిల్లర్లలో ఉపశమనం:
ప్రతిరోజూ పక్కా మానిటరింగ్‌తో యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తూ, శాఖను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసే దిశగా ఆయన అడుగులు వేస్తున్న తరుణంలో బదిలీ జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఏళ్ల తరబడి కార్పొరేషన్‌లో తిష్టవేసి అక్రమాలకు పాల్పడుతున్న కొందరు ఉన్నతాధికారులపై వేటు వేసే ప్రయత్నంలోనే ఈ బదిలీ జరిగిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. స్టీఫెన్ రవీంద్ర దాడులు, తనిఖీలతో ఉక్కిరిబిక్కిరైన కొందరు బడా రైస్ మిల్లర్లు, అక్రమార్కులు ఇప్పుడు ఆయన బదిలీతో ఊపిరి పీల్చుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. మరోవైపు, నిజాయితీపరులైన రైస్ మిల్లర్లు మాత్రం ఆయన బదిలీ పట్ల విచారం వ్యక్తం చేస్తున్నారు. అతి తక్కువ కాలంలో కార్పొరేషన్ సంపదను కాపాడి, రికవరీ చేయించిన ఘనత చరిత్రలో ఆయనకే దక్కుతుందని కొందరు మిల్లర్స్ అభిప్రాయపడుతున్నారు.

కొత్త కమిషనర్ నాగిరెడ్డి ఏం చేయబోతున్నారు?
స్టీఫెన్ రవీంద్ర స్థానంలో నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఐపీఎస్ అధికారి నాగిరెడ్డిపై ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది. రవీంద్ర ప్రారంభించిన ఈ ప్రక్షాళన యజ్ఞాన్ని నూతన కమిషనర్ నాగిరెడ్డి అదే దూకుడుతో కొనసాగిస్తారా? అక్రమార్కులైన రైస్ మిల్లర్లపై, వారికి వత్తాసు పలికే అవినీతి అధికారులపై చర్యలు ఇలాగే కఠినంగా కొనసాగుతాయా? లేక తనిఖీలు, దాడులు తగ్గుముఖం పడతాయా? అన్న ఆసక్తి అటు మిల్లర్లలో, ఇటు అధికార వర్గాల్లో సర్వత్రా నెలకొంది.

తిష్టవేసిన అధికారులను కదిలిస్తేనే వ్యవస్థ బాగుపడుతుంది:
స్టీఫెన్ రవీంద్ర వేసిన బాటలోనే నూతన కమిషనర్ నాగిరెడ్డి కూడా శాఖను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి, వ్యవస్థను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకుపోవాలని నిజాయితీపరులైన రైస్ మిల్లర్లు బలంగా కోరుతున్నారు. కేవలం కమిషనర్ల బదిలీలతోనే కాకుండా, పౌరసరఫరాల కార్పొరేషన్‌లో ఏళ్ల తరబడి డిప్యూటీ, కమిషనర్ స్థాయి పోస్టుల్లో పాతుకుపోయిన అవినీతి అధికారులను కూడా బదిలీ చేసి, కఠిన చర్యలు తీసుకుంటేనే వ్యవస్థ పూర్తిగా బాగుపడుతుందని మిల్లర్స్ అభిప్రాయపడుతున్నారు. మరి నిన్ననే బాధ్యతలు స్వీకరించిన కొత్త కమిషనర్ నాగిరెడ్డి ఈ సవాళ్లను ఎలా ఎదుర్కొంటారో, ప్రక్షాళనను ఏ స్థాయిలో ముందుకు తీసుకెళ్తారో వేచి చూడాలి!

చలికాలంలో షుగర్ పెరగొద్దంటే ఏం చేయాలో తెలుసా? డైటీషియన్ చెప్పినట్టు ఫాలో అయితే చాలు!



వాతావరణం చల్లగా ఉన్నప్పుడు శరీరంలో ఒత్తిడి హార్మోన్లు ఎక్కువగా విడుదలవుతాయి. ఇవి కాలేయం నుంచి ఎక్కువ గ్లూకోజ్‌ను రక్తంలోకి విడుదల చేసేలా ప్రేరేపిస్తాయి. అలాగే ఇన్సులిన్ నిరోధకతను పెంచుతాయి. అందుకే ఆహారం మారకపోయినా చలికాలంలో కొందరికి షుగర్ లెవెల్స్ పెరుగుతాయి.చలికాలం ప్రారంభమైంది. ఇప్పటికే చలిగాలులు ఎక్కువగా వీస్తున్నాయి. శీతాకాలం రాగానే వాతావరణం చల్లబడటంతో మన ఆహారపు అలవాట్లు, లైఫ్‌స్టైల్‌లో మార్పులు వస్తాయి. వేడి వేడిగా తినాలని కోరుకుంటారు. దీంతో ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ ఎక్కువగా తింటారు. ఇది ఆరోగ్యానికి ఎంత మాత్రం మంచిది కాదు. మరోవైపు సాధారణ వ్యక్తులతో పోలీస్తే షుగర్ ఉన్నవారు శీతాకాలంలో ఆహారం విషయంలో అప్రమత్తంగా ఉండాలని చీఫ్ ఆఫ్ డైటెటిక్స్ శ్రీమతి అర్చన (కిమ్స్, మహాదేవపుర, బెంగళూరు) సూచిస్తున్నారు.
సాధారణంగా డయాబెటిక్ పేషంట్లు తిండి విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏది పడితే అది తింటే రక్తంలో షుగర్ స్థాయిలు అదుపు తప్పే ప్రమాదం ఉంది. చలికాలంలో షుగర్ పేషెంట్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాల్ని డైటీషియన్ అర్చన వెల్లడించారు. ఆ పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.
మైదానంలో అగ్రెసివ్ సెలబ్రేషన్స్.. పాకిస్థాన్‌లోనూ సెన్సేషన్‌గా తెలంగాణ కుర్రాడు.. యశ్‌వీర్ గౌడ్ వివరాలివే..!
గిరిబాబుతో 55 ఏళ్ల సాన్నిహిత్యం.. గొప్ప స్నేహితుడిని కోల్పోయా: మోహన్ బాబు ఎమోషనల్
'నేనూ, కృష్ణవంశీ విడిపోలేదు.. కానీ వేర్వేరుగా ఉంటున్నాం'.. విడాకుల రూమర్స్‌పై రమ్యకృష్ణ క్లారిటీ
ఝుఝు: 47 ఏళ్ల వయసులో పాతికేళ్ల యువతిలా గ్లామర్ ట్రీట్... 'బావలే బావలే' పాటతో ట్రెండింగ్‌లో నర్గీస్ ఫక్రీ
చలికాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడం ముఖ్యం. దీంతో సహజంగానే వేడివేడిగా, రుచికరంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా ఇష్టపడతాం. ముఖ్యంగా తీపి పదార్థాలు, నూనెలో వేయించిన వంటకాలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే భోజనం వైపు మనసు మళ్లుతుంది.వీటిలో కేలరీలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్ స్థాయిల్ని అదుపులో ఉంచడాన్ని కష్టతరం చేసాయి. దీనికి తోడు చలి కారణంగా శారీరక శ్రమ తగ్గడం కూడా రక్తంలో షుగర్ లెవల్స్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంది.షుగర్ తగ్గేందుకు ఏం చేయాలి, ఎండలో ఎక్కువసేపు ఉంటే బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గుతాయా, ఎక్స్‌పర్ట్స్ ఏమంటున్నారంటేఇది చదివారా:షుగర్ తగ్గేందుకు ఏం చేయాలి, ఎండలో ఎక్కువసేపు ఉంటే బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గుతాయా, ఎక్స్‌పర్ట్స్ ఏమంటున్నారంటేశీతాకాలంలో ప్రత్యేకంగా తయారుచేసే వంటకాల్ని ఎక్కువగా తినడం ఒక ప్రధాన సమస్య. ఉదాహరణకు క్యారెట్ హల్వా, రకరకాల స్వీట్లు, పరాటాలు వంటివి ఈ సీజన్‌లో ఎక్కువగా తీసుకుంటారు. వీటిలో చక్కెర, మైదా, శాచురేటెడ్ ఫ్యాట్స్ (చెడు కొవ్వులు) అధిక మొత్తంలో ఉంటాయి. వీటిని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేకపోయినా, బ్లడ్ షుగర్ లెవెల్స్ ఒక్కసారిగా పెరగకుండా ఉండాలంటే వాటిని ఎంత పరిమాణంలో తింటున్నామనే దానిపై తప్పనిసరిగా నియంత్రణ ఉండాలి.చలికాలంలో పాలకూర, మెంతికూర, క్యారెట్, క్యాలీఫ్లవర్, బ్రకోలీ, ముల్లంగి వంటి పోషకాలు నిండిన కూరగాయలు పుష్కలంగా లభిస్తాయి. వీటిలో డైటరీ ఫైబర్, విటమిన్లు మెండుగా ఉంటాయి. ఇవి ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు బ్లడ్ షుగర్ స్థాయిల్ని నియంత్రించడంలో సాయపడతాయి. అయితే, సహజసిద్ధమైన తీపి ఉండే క్యారెట్, బీట్‌రూట్ వంటి కూరగాయలు, పండ్లను కూడా షుగర్ ఉన్నవారు మితంగానే తీసుకోవాలి.
చలికాలంలో చాలామంది నిర్లక్ష్యం చేసే ముఖ్యమైన విషయం 'హైడ్రేషన్' (నీరు తాగడం). వాతావరణం చల్లగా ఉండటం వల్ల దాహం వేయదు, ఫలితంగా నీరు చాలా తక్కువగా తాగుతారు. ఇది శరీరంలో నీటి శాతం తగ్గడానికి దారితీస్తుంది. శరీరంలో నీరు తగ్గినప్పుడు రక్తంలో గ్లూకోజ్ గాఢత పెరిగి షుగర్ లెవెల్స్ హెచ్చుతగ్గులకు లోనవుతాయి. కాబట్టి బయట వాతావరణం ఎంత చల్లగా ఉన్నా, రోజంతా తగినంత నీరు తాగుతూ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం చాలా అవసరం.
డయాబెటిక్ పేషంట్లు ఎట్టి పరిస్థితుల్లోనూ పూట భోజనాన్ని మానేయకూడదు. ప్రతిరోజూ ఒకే సమయానికి భోజనం చేసేలా సమయపాలన పాటించాలి. అలాగే చలి ఎక్కువగా ఉందని వ్యాయామం ఆపేయకుండా, ఇంట్లోనే చిన్నపాటి వర్కవుట్లు చేయడం లేదా ఎండ వచ్చిన తర్వాత, వాతావరణం కాస్త వెచ్చగా ఉన్నప్పుడు వాకింగ్‌కు వెళ్లడం మంచిది.
చివరగా డయాబెటిస్ ఉన్నవారు శీతాకాలపు ఆహారాలకు పూర్తిగా దూరంగా ఉండాల్సిన పనిలేదు. ఏ ఆహారాన్ని ఎంచుకుంటున్నాం, ఎంత పరిమాణంలో తింటున్నాం అనే విషయంలో విచక్షణతో వ్యవహరించడమే అసలైన రహస్యం.
ఇది కేవలం అవగాహన కోసం అందించిన సమాచారం మాత్రమే. మీ ఆహారపు అలవాట్లలో లేదా మందులలో మార్పులు చేసుకునే ముందు మీ వ్యక్తిగత వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించడం ఉత్తమం.

పంచాయతీ నిధుల చెక్కులపై అనుమానాలు!

- కంప్యూటర్ ఆపరేటర్ పేరుతో నిధుల డ్రా ఎలా చేశారు?
- నిబంధనలు పక్కనపెట్టి లావాదేవీలు చేశారా? కలెక్టర్ విచారణ జరిపించాలి
- ఎంపీఓ, ఎంపీడీఓ నుంచి జిల్లా అధికారుల వరకు సమాధానం చెప్పాలి!



పెద్దపల్లి, జోర్దార్ ప్రతినిధి: గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధుల వినియోగంపై పెద్దపల్లి జిల్లాలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముత్తారం మండలంలో గతంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహించిన పౌడాల సతీష్ అనే వ్యక్తి పేరుతో గ్రామ పంచాయతీలకు సంబంధించిన చెక్కులు జారీ కావడం, నిధులు డ్రా కావడంపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అసలు కంప్యూటర్ ఆపరేటర్ పేరుతో నిధుల లావాదేవీలు ఎలా జరిగాయి? అందుకు ఎవరు అనుమతించారు? నిబంధనల ప్రకారం ఈ లావాదేవీలు జరిగాయా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి.

కేంద్ర నిధుల వినియోగంపై పర్యవేక్షణ ఏది?
గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులను నిర్దేశిత నిబంధనల ప్రకారమే ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే సంబంధిత వ్యక్తుల పేర్లతో చెక్కులు జారీ కావడం, నిధుల డ్రా ప్రక్రియలో నిబంధనలు పాటించారా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జిల్లా స్థాయి అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. నిధుల వినియోగానికి సంబంధించిన రికార్డులు, చెక్కుల వివరాలు, బ్యాంకు లావాదేవీలను పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

అధికారుల బాధ్యత ఎవరిది?
ఈ వ్యవహారంపై ఎంపీఓ, ఎంపీడీఓ, డీఎల్‌పీఓ, డీపీఓ, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. పంచాయతీరాజ్ చట్టం, నిధుల వినియోగ నిబంధనలకు అనుగుణంగానే లావాదేవీలు జరిగాయా? చెక్కుల జారీకి సంబంధించిన అధికారిక అను ఉన్నాయా? ఎవరి ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ కొనసాగింది? అనే అంశాలను అధికారులు స్పష్టం చేయాలని కోరుతున్నారు.

కలెక్టర్ జోక్యం చేసుకోవాలి
జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి, ముత్తారం మండలంతో పాటు సంబంధిత గ్రామ పంచాయతీల చెక్కుల రికార్డులు, నిధుల డ్రా వివరాలు, బ్యాంకు లావాదేవీలపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు. తప్పులు జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.గ్రామాల అభివృద్ధి కోసం కేటాయించిన ప్రజాధనం వినియోగంలో పారదర్శకత ఉండాలి. అధికారుల నిర్లక్ష్యమా? నిబంధనల ఉల్లంఘనా? లేక అధికారిక అనుమతులతోనే లావాదేవీలు జరిగాయా? విచారణలో తేలాల్సి ఉంది. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతారా అన్నది వేచి చూడాలి.

డిమాండ్‌ను క్యాష్ చేసుకుంటున్న వ్యాపారులు.. ముల్కనూరు రైస్‌పై దోపిడీ!

కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయం? కిలోకు రూ.30 వరకు అదనపు వసూలు.. విచారణకు సామాజికవేత్త రాధాకృష్ణ డిమాండ్

హనుమకొండ, జోర్దార్ నిఘా విభాగం
తెలంగాణలో ప్రత్యేక గుర్తింపు పొందిన ముల్కనూరు బియ్యానికి పెరుగుతున్న ఆదరణను కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత 20 రోజులుగా పలు పంపిణీ కేంద్రాల్లో సరఫరా నిలిచిపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. సాధారణంగా కిలో రూ.60 నుంచి రూ.70 వరకు ఉండే బియ్యాన్ని కొన్ని ప్రాంతాల్లో రూ.80 నుంచి రూ.90 వరకు, మరికొన్ని చోట్ల రూ.100కు విక్రయిస్తున్నట్లు సమాచారం. బియ్యం నిల్వలు ఉన్నప్పటికీ సరఫరా చేయకుండా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ముల్కనూరు హోల్‌సేల్



కేంద్రాల వద్ద ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో వినియోగదారులు బియ్యం కోసం ఎదురుచూస్తున్నా తగినంత సరఫరా అందడం లేదని తెలుస్తోంది. కేంద్రాల నిర్వాహకులను ప్రశ్నిస్తే ప్రభుత్వ ఆదేశాల మేరకు, జాయింట్ కలెక్టర్ సూచనలతో సరఫరా నిలిపివేసినట్లు భిన్నమైన సమాధానాలు చెబుతున్నారని వినియోగదారులు పేర్కొంటున్నారు. మరోవైపు బియ్యం కేంద్రాలకు చేరగానే పెద్ద వ్యాపారులు కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
ఈ వ్యవహారంపై కేంద్రం నిర్వాహకుడు రామ్‌రెడ్డిని జోర్దార్ ప్రతినిధి వివరణ కోరగా, ఒకటి రెండు రోజుల్లో ప్రజలందరికీ సరిపడా ముల్కనూరు బియ్యం సరఫరా చేస్తామని, జాయింట్ కలెక్టర్ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. కాగా, కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సామాజికవేత్త రాధాకృష్ణ సీఎం రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ముల్కనూరు సహకార కేంద్రం నిల్వలు, సరఫరా, పంపిణీపై పౌరసరఫరాల శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి సామాన్య వినియోగదారులకు న్యాయం చేయాలని కోరారు.

ఉల్లికారం చికెన్ గ్రేవీ, వంటరాని వారు కూడా క్షణాల్లో చేయొచ్చు, రెగ్యులర్ చికెన్ కంటే టేస్ట్ అదిరిపోద్ది



చికెన్ ప్రియులు చాలా మందే ఉంటారు. వారు కొత్తగా ఏది ట్రై చేయాలనుకున్నా ముందుగా చికెన్ కూరనే ట్రై చేయాలనుకుంటారు. అలాంటివారు ఎప్పుడు ఒకేలా కూర చేసే బదులు ఓ సారి ఉల్లికారంతో ట్రై చేయండి అదిరిపోతుంది. ఎక్కువ మసాలాలు లేకుండానే చేసే ఈ కూరని తక్కువ టైమ్‌లోనే వంటరాని వారు కూడా ఈజీగా చేసేయొచ్చు. ఈ కూరని చపాతీ, పుల్కా, అన్నంతో కూడా బెస్ట్ కాంబినేషన్ అని చెప్పొచ్చు.కూరలు ఎప్పుడు ఒకేలా చేస్తే ఏం బాగుంటుంది. కాస్తా వెరైటీగా ఉండాలిగా. అయితే, వెరైటీగా చేయాలనుకున్నప్పుడు ఎక్కువ పదార్థాలు వేయొద్దు. కానీ, టేస్ట్ మాత్రం బ్రహ్మాండంగా రావాలి. పైగా క్షణాల్లో అయిపోవాలి. ఎన్ని అనుకుంటామా.. ఇదెలా కుదురుతుందని మళ్లీ నార్మల్‌గానే వండేస్తాం. కానీ, మీరు అనుకున్నట్లుగానే తక్కువ టైమ్‌లో, తక్కువ టైమ్‌తో ఎక్కువ టేస్టీగా తయారయ్యే కూర ఉల్లికారం చికెన్ గ్రేవీకర్రీ. ఒక్కసారి ట్రై చేశారనుకోండి. మళ్ళీ మళ్ళీ ఇదే చేసుకుని తింటారు. టేస్ట్ అదిరిపోతుంది.
మీరు మెచ్చే కథనాలుమైదానంలో అగ్రెసివ్ సెలబ్రేషన్స్.. పాకిస్థాన్‌లోనూ సెన్సేషన్‌గా తెలంగాణ కుర్రాడు.. యశ్‌వీర్ గౌడ్ వివరాలివే..!తిరుమలలో అద్భుతం జరిగిందని హైదరాబాద్ భక్తురాలి ఆనందం.. టీటీడీకి థ్యాంక్స్ చెబుతూ!
గిరిబాబుతో 55 ఏళ్ల సాన్నిహిత్యం.. గొప్ప స్నేహితుడిని కోల్పోయా: మోహన్ బాబు ఎమోషనల్
దీపావళికి స్వీట్స్ మాత్రమే కాదు, కాస్తా స్పెషల్‌గా చాట్ చేయండి, బయటి స్నాక్స్ కంటే వందరెట్లు టేస్టీ
ఇది చదివారా:ఇద్దరికీ ఈ కూర సరిపోతుంది. మీ ఇంట్లోని వారి సంఖ్యని బట్టి పదార్థాలని పెంచడం తగ్గించడం చేసుకోండి.
ముందుగా ఓ గిన్నెలో మనం తయారుచేసుకున్న ఉల్లికారాన్నిఓ టేబుల్ స్పూన్ పరిమాణంలో వేసి కొద్దిగా ఉప్పు వేసి అందులో చికెన్ ముక్కల్ని వేసి బాగా కలిపి మ్యారినేట్ చేయండి. దీనిని ఓ 10 నిమిషాల పాటు అలానే ఉంచండి. దీనిని ఎంతసేపు మ్యారినేట్ చేస్తే చికెన్ టేస్ట్ అంత బాగుంటుంది.ఎంతసేపు రెగ్యులర్ ఆమ్లెటేనా ఓ సారి ఇప్పుడు చెప్పినట్లు చేయండి, ఆరోగ్యానికి ఆరోగ్యం, రుచికి రుచి పైగా క్షణాల్లో చేసేయొచ్చుఇది చదివారా:ఎంతసేపు రెగ్యులర్ ఆమ్లెటేనా ఓ సారి ఇప్పుడు చెప్పినట్లు చేయండి, ఆరోగ్యానికి ఆరోగ్యం, రుచికి రుచి పైగా క్షణాల్లో చేసేయొచ్చు ఇప్పుడు కడాయి పెట్టి అందులో నూనె వేసి కరివేపాకు వేయాలి. కరివేపాకు చిటపటలాడాక మ్యారినేట్ చేసిన చికెన్ వేసి సిమ్‌లో పెట్టి ఉడికించాలి. 10 నిమిషాల తర్వాత మిగిలిన ఉల్లికారం వేసి మొత్తంగా ఉడికించండి. చికెన్‌లోని నీరు మొత్తం బయటికి వచ్చేసి కూరలోని నూనె మొత్తం సెపరేట్ అయ్యేవరకూ ఉడికించండి. మధ్యమధ్యలో కలుపుతూ ఉండండి. ఇదంతా సిమ్‌లో పెట్టి చేయండి. అంతే, కూర రెడీ అయినట్లే.ఇక్కడ చెప్పిన కూరని ఇద్దరు రెండు పూటలా చక్కగా తినేయొచ్చు.

హమాలీలతో కలిసి ధాన్యం బస్తా మోసిన
కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి



హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:పోలీసు అధికారిగా విధి నిర్వహణలో ఉంటూనే సామాన్య ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తన మానవత్వాన్ని చాటుకున్నారు. హనుమకొండ జిల్లా వేలేరు మండలం మల్లికుదుర్లలో రోడ్డు ప్రమాదం కారణంగా ధాన్యం బస్తాలను ట్రాక్టర్‌లోకి ఎక్కిస్తున్న హమాలీలను ఆయన గమనించారు.వెంటనే వారి వద్దకు వెళ్లి యోగక్షేమాలు అడిగి,పనిలో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు.ఈ క్రమంలో హమాలీల కష్టాన్ని స్వయంగా తెలుసు కునేందుకు వారితో కలిసి ధాన్యం బస్తాను భుజాన వేసుకుని ట్రాక్టర్‌లోకి ఎక్కించారు. పోలీసు అధికారి హోదాను పక్కనపెట్టి కూలీలతో కలిసి పనిచేయడం అక్కడున్న వారిని ఆకట్టుకుంది. ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం పట్ల పలువురు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.

ఫార్మసిస్ట్‌లు ఆరోగ్య భారత్‌కు ఆధార స్తంభాలు

(65వ జాతీయ ఫార్మసీ సప్తాహం: 15-21 నవంబర్ 2026)

ప్రపంచంలోని ఆరోగ్యసంరక్షణ నిపుణులలో మూడవ అతిపెద్ద సమూహం ఫార్మసిస్ట్ లు. భారత్ లో 13 లక్షల రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ లు ఉండగా ఎని మిదిన్నర లక్షల పైచిలుకు ఫార్మసిస్ట్ లు క్రియా శీలకంగా వృత్తిలో ఉన్నారు. దేశంలో ఫార్మసిస్ట్ ల సాంద్రత ప్రతి పదివేల జనాభాకు 9.1. ఇది ప్రప ంచ ఆరోగ్య సంస్థ సూచించిన 9.5 కు సమీ పంలో ఉంది. వీరిలో 40% మంది 35 సంవ త్సరాలకు దిగువన ఉన్నారు. దీనికి తోడు దేశం లోని రెండు వేల డి ఫార్మ్, రెండున్నర వేలు బి ఫార్మ్ కాలేజీల నుండి సుమారు 4 లక్షలు మరి యు 2 లక్షల చొప్పున పట్టాలు పుచ్చుకొని బయ టకు వస్తున్నారు. ఫలితంగా భవిష్యత్ అవస రాలకు కావలసిన ఫార్మసిస్ట్ మానవ సంపద మనకు పుష్కలంగా ఉంటుంది. ప్రపంచంలోని ఔషధ ఉత్పత్తిలో మన దేశం 5 అత్యధిక ఉత్పా దక దేశాలలో ఒకటిగా నిలిచింది. మన ఉత్ప త్తిలో 30% ఔషధాలు 200 పైగా ప్రపంచ దేశా లకు ఎగుమతి అవుతున్నాయి. క్లినికల్ ట్రయల్స్ కూడా గణనీయంగా జరుగుతున్నాయి. కానీ, ఫా ర్మసిస్ట్ సేవలను ప్రత్యక్ష ప్రజారోగ్యంలో వినియోగించుకొనే విషయంలో దేశం విఫలమైంది.

మన దేశంలో రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ కావాలంటె డి ఫార్మ్, బి ఫార్మ్ లేదా ఫార్మ్ డి పట్టా ఉండాలి. తదుపరి ఎం ఫార్మ్, ఎం ఎస్ ఫార్మసీ, పిఎచ్ డి, పి డి ఎఫ్ వంటి అదనపు అర్హతలు ఉన్నాయి. ఇ ంకా కొన్ని క్లినికల్ స్పెషాలిటీ కోర్స్‌ల రూప కల్పన జరగవలసి ఉంది. విద్యా పరంగా మెడికల్ ప్రాక్టిషనర్ లు వ్యాధి చికిత్స, ఫార్మసిస్ట్ లు ఔషధ కల్పన ప్రధానంగా అభ్యసిస్తారు. మెడికల్ ప్రాక్టిషనర్ లకు ఔషధాలు తెలిసినట్లే, ఫార్మసిస్ట్ లకు వ్యాధి చికిత్స తెలుసు. బ్రిటిష్ కాలంలో సబ్-అసిస్టెంట్ సర్జన్ హోదాలో వైద్య సేవలు అందించిన ఎపోతెకరీలు/ ఫార్మసిస్ట్ లు 1970 దశాబ్ది దాకా డిస్పెన్సరీలలో స్వతంత్ర ంగా, వైద్యశాలల్లో వైద్యాధికారి అనుపస్థితిలో ఆధికారిక ఇన్-ఛార్జ్ గా నడిపిన చరిత్ర ఉంది. ఇప్పటికీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఫార్మసిస్ట్ లే పెద్ద దిక్కు. ఆ విషయం తెలిసి, చట్టం తెలిసి కూడా జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ ఎచ్ ఎం) కింద ఏర్పాటు చేస్తున్న బస్తీ/ పల్లె దవాఖానల్లో ఫార్మసిస్ట్ లను అసలే నియమించలేదు. జాతీయ ఆరోగ్య విధానం 2017 ప్రకారం మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్‌లుగా ఫార్మసిస్ట్ లను తీసుకోవలసి ఉన్నా ఎన్ ఎచ్ ఎం అధికారులు ఎంపిక చేయడం లేదు.



ప్రభుత్వాల పాక్షిక అవగాహన, ఉన్నతాధికారుల ఒంటెద్దు ఆధిపత్యం మూలంగా ప్రజలకు ఫార్మ సిస్ట్‌ల సేవలు సమగ్రంగా అందక పోగా, ఫార్మ సిస్ట్‌లు నిమ్నఉద్యోగిత, నిరుద్యోగిత అనుభవి స్తున్నారు. ఆరోగ్య శాఖ అధికారులకు మెడికల్ ప్రాక్టిషనర్‌లు మాత్రమే, అదేవిధంగా మెడికల్ ప్రాక్టిషనర్‌లకు కూడా తామే ఆరోగ్యరంగ సర్వ స్వం అనే భావన ప్రబలంగా నిండి ఉంది. ఫార్మ సిస్ట్‌ల తోడ్పాటుతో అందరికి ఆరోగ్యం, నాణ్య మైన వైద్యం అందించవచ్చు అనే పరిష్కార వాస్త వికత కంటె వారి అభిజాత్యమే రాజ్యమే లుతున్నది.

నేషనల్ మెడికల్ కమీషన్, డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కళాశాలల అనుమతి ఇచ్చేటప్పుడు అనుబంధ హాస్పిటల్ లలో ఫార్మసీ డిపార్ట్‌మెంట్స్ ప్రాధాన్యతను విస్మరిస్తున్నాయి. అన్ని వైద్యశాలల్లో ఫార్మసీ డిపార్ట్‌మెంట్స్ నెలకొల్పాలని సుప్రీం కోర్ట్ నిర్దేశాలు ఇచ్చినా ప్రభుత్వాలకు, ఆరోగ్య శాఖ అధికారులకు చీమ పారినట్టు కూడా లేదు. ఫలి తంగా అహేతుక ఔషధ వినియోగం, ఆంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ జటిలమైన ప్రజారోగ్య సమస్యలుగా మారినాయి.

డబ్బున్న వారు యజమానులుగా మెడికల్ షాప్/ కమ్యూనిటీ ఫార్మసీ, చెయిన్ ఫార్మసీ, ఆన్ లైన్ ఫార్మసీలు నెలకొల్పుతున్నందున ఫార్మసిస్ట్ ల పాత్ర చాలా సందర్భాలలో కాగితాలకు పరిమితం అయిపోతున్నది. డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ల సంఖ్య తక్కువ ఉండి, సహాయక సిబ్బంది, అనువైన కార్యాలయాలు లేక వారు ఒత్తిడికి గురవు తున్నారు. ఇటీవలి కాలంలో క్షేత్రస్థాయిలో ఇతర శాఖలకు చెందిన అధికారుల జోక్యం పెరుగు తున్నది. ఇది డ్రగ్స్ కంట్రోల్ శాఖ ప్రత్యేకతకు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్‌ల ఆత్మగౌరవానికి, ఫార్మసీ నిర్వాహకుల ఆత్మ స్థైర్యానికి విఘాతం కలిగించే అంశం.

అభివృద్ధి చెందిన దేశాలలో ఫార్మసిస్ట్ లకు సెకం డరీ ప్రిస్క్రైబర్ అధికారాలు ఉంటాయి. ఇక్కడ ప్ర జావసరం ఉన్నా, సాంప్రదాయకంగా చికిత్సా సే వలు అందిస్తూనే ఉన్నా ఔషధ నిపుణులైన ఫార్మ సిస్ట్ లకు ఆంక్షలే ఎక్కువ.

మరి పరిష్కార మార్గాలు ఏమిటి?

- **ఫార్మసీ విద్యార్థులకు స్టైపెండ్ తో కూడిన నాణ్యమైన అభ్యాస శిక్షణ సక్రమంగా అందించాలి.**
- **ఫార్మసిస్ట్ లకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను కాలానుగుణంగా నిర్వహించాలి.**
- **అన్ని హాస్పిటల్ లలో పూర్తి స్థాయి ఫార్మసీ డిపార్ట్మెంట్స్ నెలకొల్పే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి.**
- **ఔషధాలు, వ్యాక్సిన్స్ ఉన్న అన్ని చోట్ల ఫార్మసిస్ట్ లను నియమించాలి.**
- **24 గంటలు నడిచే వైద్యశాలల్లో ప్రతి షిఫ్ట్ కు సరిపడే విధంగా ఫార్మసిస్ట్ లను నియమించాలి.**
- **ఫార్మసిస్ట్ లు సొంత ఫార్మసీ పెట్టుకోవటానికి బ్యాంక్ రుణాలు, ఇండెమ్నిటి ఇన్సూరెన్స్ సదుపాయాలు కల్పించాలి.**
- **పెద్దల వ్యాక్సినేషన్ పట్ల అవగాహన కల్పించి కమ్యూనిటీ ఫార్మసీలను వ్యాక్సినేషన్ కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. తద్వారా సాంక్రామిక వ్యాధులను నివారించటంతో పాటు ఆంటీ మైక్రోబియల్ వాడకంను నియంత్రించవచ్చు.**
- **ఫార్మసిస్ట్ లు స్వయంగా కమ్యూనిటీ/ సోషియల్ ఫార్మసీ ప్రాక్టీస్ చేపట్టి ప్రైమరీ కేర్, మెడికేషన్ మేనేజ్మెంట్, దీర్ఘవ్యాధుల నిర్వహణ, వ్యాధి నిరోధకత, ఆహారం, జీవన శైలి, పోషణ వంటి సేవలు అందించి ప్రజల ఆదరం పొందాలి.**
- **ఫార్మకోవిజిలెన్స్ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ ల పాత్ర పెంచాలి.**
- **పరిశ్రమలో ప్రతి దశలో ఫార్మసిస్ట్ పర్యవేక్షణ ఉండాలి.**
- **ఫార్మసీ కళాశాలలలో ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ (ఐ పి ఎ) స్టూడెంట్ ఫోరంను బలోపేతం చేయాలి.**
- **ఫార్మసిస్ట్ లందరూ ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ (ఐ పి ఎ) సభ్యత్వం స్వీకరించి ఆరోగ్య వైజ్ఞానిక సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలి.**
- **ఐ ఎం ఎ, ఐ డి ఎ వంటి సహ సంఘాలతో కలిసి సమన్వయంతో పనిచేయాలి.**

ఆరోగ్య వ్యవస్థకు ఆధార స్తంభాలైన ఫార్మసిస్ట్ లను బలోపేతం చేసి, వారి విజ్ఞానాన్ని, సేవలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా వినియోగించుకొంటే ఆరోగ్య భారత్ సాకారం సులభసాధ్యం! అందుకే ఐ పి ఎ ఈ 65వ జాతీయ ఫార్మసీ సప్తాహానికి "ఆరోగ్యవంతమైన భవితకు ఫార్మసిస్ట్ ల సశక్తీకరణ" (ఎంపవరింగ్ ఫార్మసిస్ట్స్ ఫర్ హెల్దియర్ ఫ్యూచర్) అనే నినాదాన్ని ఎంపిక చేసింది.



డాక్టర్ రాపోలు సత్యనారాయణ
ఫోన్: 9440163211
(వ్యాసకర్త ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ జీవితకాల సభ్యుడు)

ఎన్ఎస్ ఇండస్ట్రీస్‌ను ప్రారంభించిన
శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్,జోర్దార్ ప్రతినిధి:రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మాన్‌ఖాల్‌లోని టీజీఐఐసీ ప్లాస్టిక్ పార్కులో ఆదివారం నిర్వహించిన ఎన్ఎస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పరిశ్రమను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రోత్సాహం అందిస్తుండటంతో యువ పారిశ్రామికవేత్తలు పరిశ్రమల స్థాపనకు ముందుకొస్తున్నారని తెలిపారు. ఎన్ఎస్ ఇండస్ట్రీస్ యాజమాన్యానికి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంస్థ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

మహిళలు వ్యాపారవేత్తలుగా
ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం



- **మంత్రి సీతక్క**
- **మల్లారెడ్డిపల్లిలో గ్రామపంచాయతీ, మహిళా సమాఖ్య భవనాల ప్రారంభం**

హసన్ పర్తి,జోర్దార్ ప్రతినిధి:మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.ఆదివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయం,మహిళా సమాఖ్య (వీవో) భవనాలను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి,కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణితో కలిసి మంత్రి ప్రారంభించారు.అనంతరం చేయూత పింఛన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి ద్వారా వడ్డీలేని రుణాలు అందిస్తూ స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలు కేవలం పొదుపుకే పరిమితం కాకుండా పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు,చేపల విక్రయ కేంద్రాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు తదితర వ్యాపారాలను నిర్వహించే స్థాయికి ఎదిగాయని పేర్కొన్నారు.మహిళా సంఘాల సభ్యుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు బీమా సదుపాయాలు కల్పిస్తున్నామని,అర్హులైన మహిళలకు కొత్త పింఛన్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మల్లారెడ్డిపల్లి గ్రామంలో రూ. 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, రూ. 10 లక్షలతో మహిళా సమాఖ్య భవనం, రూ. 3.50 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు మంత్రి వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలతో ప్రభుత్వం అండగా ఉందన్నారు.ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుతో పాటు నిరుపేదలు,మహిళలు, దివ్యాంగులు,ఒంటరి మహిళలకు సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు.కొత్తగా 4.5 లక్షల పింఛన్లు మంజూరు చేయడం ద్వారా అర్హులకు ఆర్థిక భరోసా కల్పించిందని పేర్కొన్నారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రజాపాలనలో సన్నబియ్యం,కొత్త రేషన్ కార్డులు,ఉచిత బస్సు ప్రయాణం,నూతన పింఛన్లు వంటి పథకాలతో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం మహిళా క్యాంటీన్లు,పెట్రోల్ బంకులు, ఇతర వ్యాపార అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మేన శ్రీను, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే జీవితానికి సరైన మార్గం



మహబూబాబాద్,జోర్దార్ ప్రతినిధి:59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను జిల్లా పౌరసంబంధాల అధికారి (డీపీఆర్ఓ) పసునూరి రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు మనిషికి జీవితంలో సరైన మార్గాన్ని చూపిస్తాయని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. మంచి పుస్తకాలు జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్లు జి. విజేందర్, రుద్రారపు వీరేందర్, సిబ్బంది భూలక్ష్మి, యాదమ్మ, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిర్సా ముండా పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం



వరంగల్ ,జోర్దార్ ప్రతినిధి:భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలను ఆదివారం వరంగల్ జిల్లా పర్వతగిరిలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై బిర్సా ముండా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల హక్కు లు, ఆత్మగౌరవం, సంస్కృతి పరిరక్షణ కోసం బిర్సా ముండా చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుమ, డీటీడీవో నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కుల కోసం
పోరాడిన వీరుడు బిర్సా ముండా



చింతూరు,ఏపీ స్టేట్ జోర్దార్ ప్రతినిధి:ఆదివాసీ సమరయోధుడు, స్వాతంత్ర్య పోరాట వీరుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. 1875 నవంబర్ 15న జన్మించిన బిర్సా ముండా బ్రిటీష్ పాలకుల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడి ఆదివాసీల్లో చైతన్యం నింపారు. గిరిజనుల భూమి హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించి, వారిని సంఘటితం చేసి బ్రిటీష్ సైన్యాన్ని ఎదిరించారు.

కేవలం 25 ఏళ్ల వయసులోనే మరణించినప్పటికీ, ఆయన పోరాట స్ఫూర్తి నేటికీ ఆదివాసీలకు ప్రేరణగా నిలుస్తోంది. 1900 మార్చి 3న బ్రిటీష్ సైనికులు ఆయనను అరెస్టు చేయగా, అదే ఏడాది జూన్ 9న జైల్లో కన్నుమూశారు. గిరిజన హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన బిర్సా ముండా సేవలు చిరస్మరణీయమని పలువురు కొనియాడారు.

మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన
56వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకా హరిబాబు



హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:వర్ధన్నపేట నియోజక వర్గంలోని మల్లారెడ్డిపల్లిలో ఆదివారం నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ తాగునీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్కను 56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకా హరిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రిని కలవడం పట్ల హరిబాబు సంతోషం వ్యక్తం చేశారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ఈ సందర్భంగా చర్చించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికల పాత్ర ఎనలేనిది

ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికలు నాలుగో స్తంభం గా కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించడం, ప్రభుత్వ విధానా లను ప్రజల ముందుకు తీసుకురావడం, ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడం పత్రికల ప్రధాన బాధ్యతలు.ప్రతి సంవత్సరం నవంబర్ 16న జాతీయ పత్రికా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. 1966 నవంబర్ 16న భారత ప్రెస్ కౌన్సిల్ కార్యకలాపాలు ప్రారంభమైన సందర్భంగా ఈ రోజును జరుపుకుంటారు.

ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా, తప్పుడు వార్తలు, ఏఐ సాంకేతికత వంటి సవాళ్ల నేపథ్య ంలో జర్నలిస్టులు వార్తల నిజానిజాలను నిర్ధారిం చి ప్రజలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 2026లో భారత ప్రెస్ కౌన్సిల్ 60 సం వత్సరాలు పూర్తి చేసుకుంటోంది. ?

పత్రికా స్వేచ్ఛను కాపాడుతూ, నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా పనిచేసే జర్నలిస్టుల సేవలు అభినందనీయం. సమాజంలో అణగారిన వర్గాల గొంతుకగా పత్రికలు నిలవాలి.

ప్రతి సంవత్సరం నవంబర్ 16న జరుపుకునే జాతీయ పత్రికా దినోత్సవం, భారత పత్రికా మం డలి (PCI) స్థాపనను గుర్తించేందుకు ఎంతో ప్రాధాన్యం కలిగి ఉంది. 1966లో స్థాపించిన ఈ మండలి, మీడియా రంగంలో అత్యంత ముఖ్య మైన పత్రికా స్వేచ్ఛను కాపాడటం మరియు నైతి కమైన పత్రికా విలువలను సమర్థించడం అనే లక్ష్యంతో పని చేస్తోంది.భారత పత్రికా మండలి 1978లో స్థాపితమైన ప్రెస్ కౌన్సిల్ చట్టం ద్వారా పత్రికల స్వేచ్ఛను రక్షించడానికి మరియు పత్రికా విలువల పట్ల నైతిక బాధ్యతను పెంచడానికి పని చేస్తోంది. పత్రికా మండలి ప్రకటనల యొక్క న్యా యసంగతత, నిజాయితీ, మరియు వ్యావహారిక ప్రమాణాలను కాపాడటానికి కృషి చేస్తుంది. పత్రికలు ప్రజాస్వామ్యానికి మూలస్తంభంగా మా



రేందుకు, ఈ మండలి సాధన ప్రాముఖ్యతను నిర్వహిస్తుంది.

జాతీయ పత్రికా దినోత్సవం పత్రికలు ప్రజా స్వామ్య వ్యవస్థలో చేసే పాత్రను గుర్తించే రోజు మాత్రమే కాదు, అది పత్రికల విజయాలు మరి యు అవి ఎదుర్కొనే సవాళ్లపై చర్చించడానికి ఒక వేదిక కూడా. ఈ రోజు పత్రికల స్వేచ్ఛను, నిజా యితీని మరియు సమర్థతను పట్ల ఉన్న బాధ్య తను గుర్తించే సందర్భంగా మారింది.

"నైతిక పత్రికా విలువల ప్రాముఖ్యత "

జాతీయ పత్రికా దినోత్సవం ప్రధానంగా పత్రికా రంగం లో నైతిక విలువల్ని పెంపొందించేందుకు, నిజాయితీ, ఖచ్చితత్వం, సమానత్వం వంటి అంశాలను ప్రోత్సహించేందుకు ఒక అవకాశం. సమాజం మొత్తానికి నిజమైన సమాచారాన్ని అం దించటం, అర్థవంతమైన అభిప్రాయాలను వ్యక్తం చేయటం, మరియు సమాజంలోని అంశాలను ప్రశ్నించడం వీటి ద్వారా జర్నలిస్టులు తమ బాధ్య తను నిర్వహించాలి.ఈ రోజు, తప్పుగా వ్యాప్తి చెందుతున్న వార్తలు, అపోహలు మరియు అశ్రద్ధ విషయాలను పోగొట్టడం అవసరమైందని, నిజా యితీ మరియు సమర్థతగా పత్రికలు వ్యవహరి ంచాల్సిన బాధ్యతను చర్చించేందుకు అవకాశ మవుతుంది.

జాతీయ పత్రికా దినోత్సవం దేశవ్యాప్తంగా పత్రి కా సంఘాలు, మీడియా సంస్థలు మరియు ఇతర ప్రముఖ వ్యక్తులు వివిధ కార్యక్రమాలు నిర్వహి ంచి జరుపుకుంటారు. ఇది ప్రజాస్వామ్యానికి పత్రి కల పాత్రను అర్థం చేసుకోవడానికి, వాటి స్వేచ్ఛ మరియు బాధ్యతలపై ఆలోచించడానికి ఒక గొప్ప దినోత్సవం.

మొత్తం మీద, జాతీయ పత్రికా దినోత్సవం పత్రి కల స్వేచ్ఛను మరియు నైతిక బాధ్యతలను గురి ంచేందుకు, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఆవశ్యకతను తెలియజేయడానికి ఒక ముఖ్యమైన సందర్భం

పత్రిక విలేకరుల మీద దాడులు జరుగుతున్నా యి.పత్రికా విలేకరులు సమాజానికి సేవ చేస్తున్న ప్పటికీ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. వారి సమస్యలను ప్రభుత్వం గుర్తించి, ఇచ్చిన హా మీలను అమలు చేసి, జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కాపాడాలి.

జర్నలిస్టులకు గౌరవం కావాలి వారికి భద్రత కావాలి -- ఆరోగ్య భరోసా కావాలి -- ఇంటి స్థలం కావాలి -- జీవన భద్రత కావాలి.

నవంబర్ 16 న జాతీయ పత్రిక దినం సందర్భంగా

కామిడి సతీష్ రెడ్డి
భూపాల్ పల్లి జిల్లా
9848445134

పంచాయతీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల
గెలుపునకు సమష్టిగా కృషి చేయాలి



ఏపీ స్టేట్ జోర్దార్ ప్రతినిధి:స్థానిక పంచాయతీ ఎన్నికల్లో సీపీఎం బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని ఎంపీటీసీ పాయం సీతారామయ్య పిలుపునిచ్చారు.కూనవరం మండలంలోని సీపీ ఎం కార్యాలయం మార్తా శ్రీరామమూర్తి భవన ంలో ఆదివారం మేకల నాగేశ్వరరావు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాయం సీతారామయ్య మాట్లాడు తూ ప్రతి పంచాయతీలో ఎన్నికల ప్రచారాన్ని ము మ్మరం చేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు.

ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, మండల కమిటీ సభ్యులు పాయం సత్యనారాయణ, తాలూరి శ్రీనివాసరావు, బొగ్గ సుబ్బయ్య, బొగ్గ రామారావు, తెల్లం తమ్మయ్య,మాజీ సర్పంచ్ సోడా శంకర్ తది తరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవానికి
భూరీ విరాళం



- **రూపాయలు 2,00,116 అందించిన ఓడితల ప్రణవ్ బాబు**

(వీణవంక, జోర్దార్ ప్రతినిధి)భూలక్ష్మి, మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్ఠాపన గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. ప్రతిష్ఠాపన మహోత్సవానికి తన వంతు సహాయంగా రూ. 2,00,116 విరాళాన్ని సర్పంచ్ కర్ర విజయ భగవాన్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలకు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొడ్రా యి ప్రతిష్ఠాపన మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఇలాంటి కార్యక్రమాలు గ్రామ ప్రజ ల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అమ్మవార్ల ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, గంగాడి తిరుపతిరెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, సాహెబ్ హుస్సేన్, వావి లాల సత్యనారాయణ, జడల శ్రీకాంత్, మేక శ్రీని వాస్,చిన్నాల ఐలయ్య యాదవ్, నల్ల కొండల్ రెడ్డి,

మోటం శ్రీనివాస్ ,సంపత్, హరీష్ రెడ్డి, అని ల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయ వి.సీకి గౌడ విద్యావంతుల వేదిక మద్దతు

హైదరాబాద్, జోర్దార్ డెస్క్: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స లర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న అల్తాస్ జాన య్యకు గౌడ సామాజిక విద్యావంతుల వేదిక తన సంపూర్ణ మద్దతు, సంఘీభావం తెలియజేస్తోంది. దాదాపు 60 సంవత్సరాల విశ్వవిద్యాలయ చరి త్రలో తొలిసారిగా బీసీ గౌడ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి వైస్ ఛాన్సలర్‌గా నియమితులు కా వడం ఒక చారిత్రాత్మక పరిణామం. ఇది కేవలం ఒక వ్యక్తికి లభించిన పదవి మాత్రమే కాదు; ఉన్నత విద్యా రంగంలో సామాజిక న్యాయం, స మాన అవకాశాలు, అన్ని వర్గాల ప్రాతినిధ్యానికి దక్కిన గుర్తింపుగా భావిస్తుందని జి.వి.వి అధ్య క్షులు పల్లె ఉపేందర్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయితే, ప్రస్తుత వివాదాన్ని కొం దరు స్వార్థ ప్రయోజనాలున్న వ్యక్తులు, కొంత మంది ఉద్యోగులు మరియు రాజకీయ శక్తులు తమ వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం



తిరిగి తెరపైకి తీసుకువచ్చి, వైస్ ఛాన్సలర్‌ను పదవి నుంచి తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇటువంటి పరి ణామాలు విశ్వవిద్యాలయ ప్రతిష్ఠకు, విద్యా వా తావరణానికి ఏమాత్రం శ్రేయస్కరం కావు.

ఏవైనా ఆరోపణలు ఉంటే వాటిని సంబంధిత అ ధికారులు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విచా రించాలి. అయితే, ఆరోపణలు వచ్చినంత మాత్రా న ఒక వ్యక్తిని ముందుగానే దోషిగా నిర్ధారించడం లేదా రాజకీయ, వ్యక్తిగత ఒత్తిళ్లకు తలొగ్గి పదవి నుంచి తొలగించాలని ప్రయత్నించడం సమంజ సం కాదు. వైస్ ఛాన్సలర్ తన బాధ్యతలను స్వే చ్ఛగా, గౌరవప్రదంగా నిర్వహించేందుకు తగిన అవకాశం కల్పించాలని ప్రకటనలో స్పష్టం చేశారు.అల్తాస్ జానయ్య ఒక మేధావి, సైంటి స్టు, ఎన్నో అవార్డులు అందుకున్న గొప్ప విద్యావ ంతుడు. మాకు ఉన్న సమాచారాన్ని బట్టి

అతని 60 సంవత్సరాల జీవితంలో ఏ మహిళతో ఏ విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించింది లేదు . కావున ఆయన పనితీరు, పరిపాలనా సామర్థ్యం, అర్హతలను నిష్పక్షపాతంగా అంచనా వేయాలి. ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి , రాష్ట్ర గవర్నర్ సంబంధిత ఉన్నతాధికారులు, ఎలాంటి రాజకీయ లేదా ఇతర ఒత్తిళ్లకు తావివ్వకుండా న్యాయం, ధర్మం, నిబంధనల ప్రకారం వ్యవహరించాలని గౌడ విద్యావంతుల వేదిక విజ్ఞప్తి చేస్తోంది. బీసీ వర్గాలకు ఉన్నత విద్యా సంస్థల్లో కీలకమైన పద వుల్లో తగిన ప్రాతినిధ్యం లభించడం సామాజిక న్యాయ సాధనలో ఒక ముఖ్యమైన ముందడుగు. అటువంటి ప్రాతినిధ్యాన్ని వ్యక్తిగత లేదా వర్గ ప్రయోజనాల కోసం అడ్డుకోవడం ప్రజాస్వామ్య, సామాజిక న్యాయ స్ఫూర్తికి విరుద్ధం.జి.వి.వి సా మాజిక న్యాయం, సమాన అవకాశాలు, సంస్థా గత గౌరవం మరియు నిష్పక్షపాత విధానాలకు కట్టుబడి ఉంది.

వైస్ ఛాన్సలర్‌పై అనవసర ఒత్తి ళ్లు లేకుండా, ఆయన గౌరవప్రదంగా తన బాధ్యతలను కొనసా గించేందుకు ప్రభుత్వం మరియు సంబంధిత వర్గాలు సహకరించాలని విజ్ఞప్తి చేస్తు న్నామని సంస్థ అధ్యక్షులు పల్లె ఉపేందర్ గౌడ్ ప్రకటనలో పేర్కొన్నారు.

బాడ్రాయి ప్రతిష్ఠాపనకు రూ.1.16 లక్షల విరాళం



- **గ్రామానికి స్వయంగా వచ్చి ఏర్పాట్ల పరిశీలన.. ఉదయ్ నందన్ రెడ్డికి గ్రామస్తుల కృతజ్ఞతలు**

(వీణవంక, జోర్దార్ ప్రతినిధి)వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న భూలక్ష్మి, మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవానికి యూపీటీవీ, ట్యూరిటో సంస్థల వ్యవస్థాపకుడు, అధిపతి పాడి ఉదయ్ నందన్ రెడ్డి రూ.1,16,000 భారీ విరాళం అందజేశారు. గ్రామానికి స్వయంగా విచ్చేసిన ఆయన గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్తులతో కలిసి ప్రతిష్ఠాపన ఏర్పాట్లను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవాలను ఘనంగా, భక్తిశ్ర ద్ధలతో నిర్వహించాలని ఆకాంక్షిస్తూ ఆర్థిక సహా యం అందించారు. గ్రామ సంస్కృతి, సంప్రదా యాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల ఆయన చూపిన అభిమానం, సహకారం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ శుభకార్యానికి అం డగా నిలిచిన ఉదయ్ నందన్ రెడ్డికి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ 6 గ్యారంటీలు
420 హామీలు అమలు చేయడంలో విఫలం

- **బీజేపీ భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి**



మొగుళ్లపల్లి,జోర్దార్ ప్రతినిధి:ఆరు గ్యారంటీల పేరు తో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి విమర్శించారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగ యువత, రైతులు, మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపిం చారు. నిరుద్యోగ భృతి, రెండు లక్షల ఉద్యోగాలు, మెగా డీఎస్సీ, రైతు భరోసా, రుణమాఫీ వంటి హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేద న్నారు.ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశంలో రహదారులు, రైల్వేలు, పేదలకు ఇళ్లు, ఉచిత రేషన్, డిజిటల్ ఇండియా, రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాలతో అభివృద్ధి సాధిస్తోందని పేర్కొన్నారు.తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడి బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజ ల్లోకి తీసుకెళ్లి, ప్రధాని మోడీ అభివృద్ధి కార్య క్రమాలను ఇంటింటికీ వివరించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో భూపాలపల్లి నియోజక వర్గంలో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని రవీందర్ రెడ్డి అన్నారు.

రైతాంగ పోరాటాలకు దిశానిర్దేశం చేయనున్న
ఏఐకేఎస్ జాతీయ మహాసభలు



- **జమ్మికుంట నుంచి నల్లగొండకు భారీగా తరలిన రైతులు, కార్మికులు**
- **36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపు -చెల్వూరి రాము**

జమ్మికుంట, జోర్దార్ ప్రతినిధి: అఖిల భారత రైతు సంఘం (ఏఐకేఎస్) 36వ జాతీయ మహా సభలను విజయవంతం చేసేందుకు జమ్మికుంట ప్రాంతం నుంచి రైతాంగం, కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో నల్లగొండకు బయలుదేరింది. నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండ పట్టణంలో జరిగే ఈ మహాసభలు దేశవ్యాప్తంగా రైతాంగ ఉ ద్యమాలకు భవిష్యత్తు కార్యాచరణను నిర్దేశించ నున్నాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు చెల్వూరి రాము అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం లోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 2 వేల మంది ప్రతినిధులు జాతీయ మహాసభలకు హాజ రవుతున్నారని తెలిపారు. ఇప్పటివరకు రైతాంగం నిర్వహించిన పోరాటాలు, ఉద్యమ కార్యక్రమా లను సమీక్షించడంతో పాటు దేశవ్యాప్తంగా రైతు లు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చి ంచనున్నట్లు పేర్కొన్నారు.

రైతుల హక్కుల సాధన, వ్యవసాయ రంగ సమ స్యల పరిష్కారం, రైతాంగ ఐక్యత బలోపేతం వం టి అంశాలపై చర్చించి భవిష్యత్తులో చేపట్టాల్సిన ఉద్యమాలకు కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. రైతులు, కార్మికులు ఐక్యంగా ఉద్యమి ంచినప్పుడే హక్కుల సాధన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జాతీయ మహాసభల భారీ బహిరం గ సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బాచిర సంపత్ రావు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, రైతు సంఘం జిల్లా నాయకులు శీలం అశోక్, కైత లింగారెడ్డి, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి వడ్లూరి కిషోర్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కదిరె రమేష్, నాయకులు కొంకట చంద్రయ్య, ప్రతాప శ్రీనివాస్, బండ నురేష్, మొరే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలల సమస్యల పరిష్కారానికి పిల్లల ప్రజావాణి



వరంగల్, జోర్దార్ ప్రతినిధి: బాలల హక్కుల పరిరక్షణ, వారు ఎదుర్కొంటున్న సమ స్యల పరిష్కారమే లక్ష్యంగా నవంబర్ 16న సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో పిల్లల ప్రజావాణి కార్య క్రమం నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి రాజమణి తెలిపారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆ ధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొ న్నారు. బాల కార్మికత్వం, బాల్య వివాహాలు,బాలలపై హింస, వేధింపులు,నిర్లక్ష్యం తదితర సమస్యలపై బాలలు, తల్లిదండ్రులు తమ ఫిర్యాదు లు సమర్పించవచ్చని తెలిపారు.

సంబంధిత అధికారుల సమన్వయంతో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చిలగడదుంప మెంతికూర కర్రీ..
భలే రుచిగా ఉంటుందండీ!

కావాల్సిన పదార్థాలు:చిలగడ దుంపలు: నాలుగు, మెంతికూర: ఒకటిన్నర కప్పు,నూనె: రెండు టేబుల్ స్పూన్లు,నెయ్యి: టేబుల్ స్పూను,కారం: టీ స్పూను,పెరుగు: పెద్ద గరిటెడు,ఆమ్‌చూర్: అర స్పూను,జీరాపొడి, ధనియాపొడి: అరస్పూను చొప్పున.ఉప్పు: తగినంత

తయారు చేసే విధానంచిలగడ దుంపల్ని బాగా కడిగి చిన్న గుండ్రటి ముక్కలుగా తరిగి నీళ్లలో వేసుకోవాలి. మెంతికూరను కడిగి సన్నగా తరిగి పక్కకు పెట్టుకోవాలి. ఒక బాణలి పెట్టి టేబుల్ స్పూను నూనె, అరస్పూను నెయ్యి వేసి కొంచెం ఉప్పు జోడించి మెంతికూరను వేయించి తీయాలి. ఇప్పుడు అదే బాణట్లో మరో స్పూను నూనె,



అరస్పూను నెయ్యి వేసి తరిగి పెట్టుకున్న చిలగడ దుంపలు వేసి, కొద్దిగా నీళ్లు చల్లి మూత పెట్టి మగ్గనివ్వాలి. చిన్న గిన్నెలో పెరుగు తీసుకుని అందులో ధనియా పొడి, జీరా పొడి, ఆమ్‌చూర్, కారం, కూరకు సరిపడా ఉప్పు కలుపుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని బాణట్లో పోసి కూరంతా సమంగా కలపాలి. అంతే.... రుచిగా ఉండే చిలగడదుంప మెంతికూర కర్రీ సిద్ధమైపోతుంది

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
సోమవారం,
నవంబర్ 16 2026

విధివిధానాలు ప్రకటించకుండా

ఇంటర్ విద్య రద్దు ప్రకటన ఎలా చేస్తారు?





- **ముందుగా స్పష్టమైన విద్యా విధానం ప్రకటించాలి**
- **కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలపై చర్యలేవి? -- యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి**

హనుమకొండ జోర్దార్ ప్రతినిధి:ఇంటర్మీడియట్ విద్యపై స్పష్టమైన విధివిధానాలు ప్రకటించకుండా రద్దు చేస్తున్నట్లు ప్రకటన చేయడం సరైన పద్ధతి కాదని భారత ఐక్య విద్యార్థి సమాఖ్య (యూఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి అన్నారు. ముందుగా ఇంటర్ విద్యపై సమగ్ర విధానాన్ని ప్రకటించి, విద్యావేత్తలు, మేధావులతో చర్చించిన అనంతరం నిర్ణయం తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.

ఈ మేరకు హనుమకొండ జిల్లా కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు సూరజ్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి మాదం తిరుపతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యకు ఫీజుల నియంత్రణ లేకపోవడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధిక ఫీజుల ఒత్తిడితో విద్యార్థుల ఆత్మహత్యలకు దారితీసిన ఘటనలు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్పొరేట్ కళాశాలల ప్రచారానికి అడ్డుకట్ట ఏది?

ఇంటర్మీడియట్ విద్యను శ్రీచైతన్య, నారాయణ వంటి కార్పొరేట్ విద్యాసంస్థలే శాసించే పరిస్థితి నెలకొందని విమర్శించారు. కార్పొరేట్ విద్యా సంస్థల అనియంత్రిత ప్రచారాన్ని అడ్డుకోవడంలో గత ప్రభుత్వాలతో పాటు ప్రస్తుత ప్రభుత్వం కూడా విఫలమైందని ఆరోపించారు. హైదరాబాద్ నగరంలో అనేక ఇంటర్మీడియట్ కళాశాలలు సరైన అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నట్లు అధికారులు ప్రకటించినప్పటికీ, వాటిపై కేసులు నమోదు చేయకపోవడం, కఠిన చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు.

విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఇంటర్ విద్య విషయంలో ప్రభుత్వం, అధికారులు కపట వైఖరి వీడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్రాల హక్కులను హరించే జాతీయ విద్యావిధానాన్ని వ్యతిరేకించాలి

జాతీయ విద్యావిధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రోత్సహిస్తున్నట్లు వ్యవహరించడం సిగ్గుచేటని తిరుపతి విమర్శించారు. రాష్ట్రాల విద్యా సంబంధిత హక్కులను హరించే విధానాలను వ్యతిరేకించాలని, రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని కోరారు. విద్యారంగంలో కీలక నిర్ణయాలు తీసుకునే ముందు విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.

ప్రైవేటు వసతి గృహాల్లో వసతులేవి?

చలి తీవ్రత పెరుగుతున్నప్పటికీ ప్రైవేటు వసతి గృహాల్లో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. వేడి నీటి సౌకర్యం పేరుతో తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యాలు, విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించడంలో మాత్రం విఫలమవుతున్నాయని ఆరోపించారు..ప్రైవేటు వసతి గృహాలు, కళాశాలల్లో సౌకర్యాలపై ప్రభుత్వం తక్షణమే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యాలు తమ వైఖరి మార్చుకొని విద్యార్థులకు తగిన మౌలిక వసతులు కల్పించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆయా కళాశాలల ఎదుట ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్, జిల్లా నాయకులు వరుణ్, శివకుమార్, రామ్మి, రామ్ వర్మ, రామ్ చరణ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు

ప్రత్యేక గ్రామసభలు

- **బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యం**
- **మూడు జిల్లాల్లో బాలల సమస్యలపై చర్చలు.. మూడు రోజుల్లో సంబంధిత శాఖలకు నివేదికలు పంపాలని సూచన**

జనగామ / సంగారెడ్డి / యాదాద్రి భువనగిరి:బాలల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, భద్రతే లక్ష్యంగా మూడు జిల్లాల్లో ప్రత్యేక బాలల గ్రామసభలు నిర్వహించారు. బాలల స్నేహపూర్వక గ్రామ పంచాయతీల నిర్మాణం, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమిష్టి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామ్య సంస్థ స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గ్రామసభల్లో బాలల విద్య, ఆరోగ్యం, పోషకాహారం, రక్షణ, బాలలపై హింస, దోపిడీ నివారణ తదితర అంశాలపై చర్చించారు. బాలల సమస్యలను గ్రామస్థాయిలోనే గుర్తించి పరిష్కరించేందుకు ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు.విద్య, మహిళా శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్యం, కార్మిక, పోలీస్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి కమిటీలు పాల్గొని బాలలకు ప్రభుత్వ పథకాలు, రక్షణ, పునరావాస సేవలు అందించడంపై చర్చించారు.

బాల్య వివాహ రహిత గ్రామాలే లక్ష్యం

బాల్య వివాహాల వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు దెబ్బతింటాయని, వాటి నిర్మూలనకు గ్రామస్థాయి నుంచే కృషి చేయాలని సూచించారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, మత పెద్దలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అన్ని ప్రమాణాలను పరిశీలించి ధ్రువీకరించిన గ్రామాలనే బాల్య వివాహ రహిత గ్రామ పంచాయతీలుగా ప్రకటించాలని స్పష్టం చేశారు.

మూడు పని దినాల్లో సమస్యలపై చర్యలు

గ్రామసభల్లో గుర్తించిన బాలల సమస్యలు, అవసరమైన సహాయ సేవలు, సిఫార్సులను గ్రామ పంచాయతీ కార్యదర్శులు మూడు పని దినాల్లోపు సంబంధిత శాఖల అధికారులకు పంపించాలని సూచించారు. బాధిత బాలలకు విద్య, వైద్యం, రక్షణ, సంక్షేమం, పునరావాస సేవలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా స్కోప్ ప్రతినిధులు కె. ఉప్పలయ్య, జి. మనోజ్ కుమార్, వి. సోమనర్సయ్య, ఎన్. రామగౌడ్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.సంస్థ అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నివారణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు.

ప్రతి బాలుడికి విద్య, ఆరోగ్యం, రక్షణ, సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వ శాఖలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఒక్క బాలుడి బాల్యం కూడా అన్యాయానికి బలికాకుండా చూడాలని స్పష్టం చేశారు.

పత్రిక ఒక్కటున్న పదివేల సైన్యం

నవంబర్ 16 జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

కలమే ఆయుధం.. నిజమే బలం..!
పత్రికా స్వేచ్ఛ ఉంటేనే ప్రజాస్వామ్యం నిలుస్తుంది

అక్షరమే చైతన్యం.. పత్రికే ప్రజల గొంతు..!

నాలుగవ స్తంభమే పత్రికా రంగం..!
నిజాన్ని నిలబెట్టే కలానికే వందనం

ప్రశ్నించే ధైర్యమే పత్రిక..!
పాలకులను నిలదీసే ప్రజల శక్తి



పత్రికా ప్రకటన

పత్రిక అంటే కేవలం వార్తలు తెలిపే కాగితం కాదు. ప్రజలలో ఆలోచనను రేకెత్తించే శక్తి. సమాజంలో జరిగే తప్పులను ఎత్తి చూపే ధైర్యం. పాలకులను ప్రశ్నించే గొంతు. అందుకే ఒక్క పత్రిక ఉంటే పదివేల సైన్యంతో సమానమని, ఒక్క విలేకరి ఉంటే మిత్రకోటితో సమానమని పెద్దలు చెప్పారు. ఒక్కో సిరా చుక్క వెనుక వెయ్యి మెదళ్ల ఆలోచన దాగి ఉంటుందని చెప్పడంలో అతిశయం లేదు.

ప్రజల్లో చైతన్యానికి పత్రికలే వెలుగు

వివిధ సమస్యల పట్ల ప్రజల్లో చైతన్యం పెంచడంలో పత్రికలు గొప్ప పాత్ర పోషిస్తాయి. స్వాతంత్ర్య పోరాట కాలంలో కూడా పత్రికలే ప్రజలను ఒక్కటి చేశాయి. ప్రజల హక్కుల కోసం, దేశ స్వేచ్ఛ కోసం కలాన్ని ఆయుధంగా మార్చాయి. నేడు ఆ పాత్రను సామాజిక మాధ్యమాలు కూడా పోషిస్తున్నాయి. అయినా వార్తను నిర్ధారించి, నిజాన్ని నిలబెట్టి చెప్పడంలో పత్రికల స్థానం ఇప్పటికీ ప్రత్యేకమైనదే.

తెలుగు పత్రికా ప్రయాణం

దేశంలో మొదట వచ్చిన వార్తా పత్రిక బెంగాలు వార్తా పత్రికగా పేరు పొందింది. తెలుగులో మొదటి పత్రికగా బళ్లారి కేంద్రంగా మద్రాసులో వెలువడిన సత్యదూత మాస పత్రిక నిలిచింది. ఆ తరువాత హితవాది అనే వార పత్రిక వచ్చింది. కాకినాడ నుండి కెనడా మత ప్రచార సంస్థ వెలువరించిన రావి అనే పత్రికలో మత విషయాలతో పాటు వార్తలు కూడా ఉండేవి.

సమాజం, భాష అభివృద్ధే లక్ష్యంగా కందుకూరి వీరేశలింగం పంతులు నడిపిన వివేకవర్ధని వార పత్రిక, దానితో పోటీగా వేంకటరత్నం పంతులు నడిపిన ఆంధ్ర భాషా సంజీవిని తెలుగు పత్రికా చరిత్రలో తొలి అధ్యాయాన్ని లిఖించాయి.

నవంబరు పదహారు ఎందుకు ముఖ్యం..?

ప్రతి సంవత్సరం నవంబరు పదహారువ తేదీన జాతీయ పత్రికా దినోత్సవాన్ని జరుపుకుంటారు. వేయి తొమ్మిది వందల యాభై ఆరులో భారత తొలి పత్రికా సంఘం సూచనల మేరకు వేయి తొమ్మిది వందల అరవై ఆరు నవంబరు పదహారున పత్రికా మండలిని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఆ తేదీనే జాతీయ పత్రికా దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

ఒక దేశంలో ప్రజాస్వామ్యం సక్రమంగా పనిచేస్తున్నదీ, లేనిదీ తెలుసుకోవాలంటే ఆ దేశంలో పత్రికా రంగాన్ని పరిశీలిస్తే చాలు. పత్రికా రంగంపై ఎలాంటి ఆంక్షలు లేకుండా పత్రికా స్వేచ్ఛ అమలవుతుంటే, ఆ దేశంలో ప్రజాస్వామ్య పాలనకు, చట్టబద్ధ పాలనకు ఢోకా లేదన్నట్లే.

పత్రికా రంగం అంటే నాలుగవ స్తంభం

నాలుగవ స్తంభం అనే మాట వార్తా పత్రికలు, వార్తా ప్రసార మాధ్యమాలను సూచించే మాట. ఇది రాజకీయాల్లో ప్రభావం చూపే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ప్రభుత్వ అధికారాలను ప్రశ్నించే విధంగా పనిచేస్తుంది. సాంప్రదాయకంగా రాజకీయ అధికారంలోని మూడు స్తంభాలను మతాధికారులు, ప్రభువులు, సామాన్యులు అని భావిస్తారు. వాటితో పాటు మాధ్యమాలను నాలుగవ శక్తిగా పరిగణిస్తారు.

పత్రికా మండలి బాధ్యత

పత్రికా మండలి పత్రికా రంగాన్ని పరిశీలించడంతో పాటు వార్తల తీరుతెన్నులపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలిస్తుంది. వృత్తిపరమైన తప్పులకు పాల్పడిన పత్రికలు, సంస్థల చర్యలను విమర్శిస్తుంది, ఖండిస్తుంది, చర్యలకు సిఫార్సు చేస్తుంది. అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలోని పందొమ్మిదవ అధికరణకు అనుగుణంగా పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, దాని ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఐక్యరాజ్య సమితి మే నెల మూడవ తేదీని అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినంగా ప్రకటించింది. ఈ సందర్భంగా పత్రికా స్వేచ్ఛ కోసం విశేష కృషి చేసిన వ్యక్తులు, సంస్థలు, సంఘాలకు పురస్కారాలను అందచేస్తున్నారు. పత్రికా స్వేచ్ఛకు అనేక దేశాలలో ముప్పు వచ్చిన తరుణంలో వేయి తొమ్మిది వందల తొంభై ఏడులో ఈ పురస్కారాన్ని ఏర్పాటు చేశారు.

మహమ్మారి కాలంలో పత్రికా రంగం

మహమ్మారి కాలంలో పత్రికా రంగం తీవ్రంగా దెబ్బతింది. అయినా ప్రాణాలకు తెగించి విలేకరులు క్షేత్రంలోకి వెళ్లి వార్తలను అందించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే పత్రికా స్వేచ్ఛ తప్పనిసరి. నిజాన్ని నిర్భయంగా చెప్పే పత్రికలు ఉన్నంత వరకు ప్రజాస్వామ్యం బతికే ఉంటుంది.

అందుకే ఈ జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా పత్రికా స్వేచ్ఛను కాపాడుకుందాం. నిజాయితీతో కూడిన పత్రికా రంగాన్ని గౌరవిద్దాం. ఒక్కొక్క సిరాజుక వెయ్యి మెదల్లా కలయిక.

రావుల రాజేశం
కవి రచయిత వ్యాసకర్త జర్నలిస్టు

భారత్‌లో భారీగా పెరుగుతున్న క్యాన్సర్ కేసులు

ముందస్తుగా గుర్తించడం అవసరం అంటున్న నిపుణులు



భారత్‌లో క్యాన్సర్ కేసుల సంఖ్య పెరుగుతున్న ఆందోళనకర పరిస్థితి కనిపిస్తోంది. ఏటా 16 లక్షలకు పైగా కొత్త కేసులు నమోదవుతున్నట్లు అంచనాలు చెబుతున్నాయి. గ్లోబోకాన్ 2022 నివేదిక ప్రకారం దేశంలో 14.1 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి.

వీటిలో మహిళల్లో రొమ్ము క్యాన్సర్ అత్యధికంగా ఉండగా, పెదవులు, నోటి కుహర క్యాన్సర్లు, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ కూడా ఎక్కువగా కనిపిస్తున్నాయి. వయసు, జీవనశైలి, పర్యావరణ పరిస్థితులు, వైద్య సేవలు అందుబాటులో ఉండడం వంటి అంశాలు క్యాన్సర్ వ్యాప్తిపై ప్రభావం చూపుతున్నాయి.

మహిళల్లో పెరుగుతున్న రొమ్ము క్యాన్సర్ కేసులు..

మహిళల్లో రొమ్ము క్యాన్సర్ అత్యంత సాధారణంగా మారింది. 2022లో దేశవ్యాప్తంగా సుమారు 1,92,020 కొత్త కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ 1,27,526 కేసులతో, అండాశయ క్యాన్సర్ 47,333 కేసులతో ఉన్నాయి. పట్టణ ప్రాంతాల్లో ప్రసవ వయసులో మార్పులు, ఆలస్యంగా పిల్లలను కనడం, ఆహారపు అలవాట్లలో మార్పులు రొమ్ము క్యాన్సర్ పెరుగుదలకు కారణమవుతున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లోపం, హెచ్‌పీవీ టీకాపై సమాచారం లేకపోవడం, తగిన పరీక్షలు అందుబాటులో లేకపోవడం వల్ల గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ఆలస్యంగా గుర్తించే ప్రమాదం ఉంది. పురుషుల్లో పెదవులు, నోటి కుహర క్యాన్సర్లు ఎక్కువగా నమోదవుతున్నాయి.

2022లో పురుషుల్లో వీటికి సంబంధించి సుమారు 1,07,812 కొత్త కేసులు నమోదవగా, ఊపిరితిత్తుల క్యాన్సర్ 58,970, అన్నవాహిక క్యాన్సర్ 45,608 కేసులు నమోదయ్యాయి. పొగాకు నమలడం, గుట్కా ఇతర పొగలేని పొగాకు ఉత్పత్తులు, ధూమపానం ఈ క్యాన్సర్లకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి.

40 ఏళ్లు దాటిన వారిలోనే ఎక్కువ..

వయసు పెరిగే కొద్దీ క్యాన్సర్ ముప్పు కూడా పెరుగుతుంది. ముఖ్యంగా 40 ఏళ్లు దాటిన వారిలో ఎక్కువ కేసులు కనిపిస్తున్నాయి. కాల క్రమేణా కణాల్లో జన్యుపరమైన మార్పులు పేరుకుపోవడం, పొగాకు, కాలుష్యం వంటి అంశాలకు దీర్ఘకాలం గురికావడం ప్రమాదాన్ని పెంచుతాయి. వృద్ధుల్లో పురుషులకు ప్రోస్టేట్ క్యాన్సర్, రుతుక్రమం ఆగిన మహిళలకు రొమ్ము తదితర హార్మోన్ సంబంధిత క్యాన్సర్ల ముప్పు ఎక్కువగా ఉంటుంది. పొగాకు వినియోగం తోపాటు అధికంగా శుద్ధి చేసిన ఆహార పదార్థాలు తీసుకోవడం,

శారీరక శ్రమ లేకపోవడం, జీవక్రియ సంబంధిత సమస్యలు కూడా కొన్ని క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతాయి. మరోవైపు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక క్యాన్సర్ ఆసుపత్రులు, ఆధునిక పరీక్షలు, నిపుణులైన వైద్యులు అందుబాటులో లేకపోవడంతో రోగులు చికిత్స కోసం నగరాలకు వెళ్లాల్సి వస్తోంది.

ప్రయాణ ఖర్చులు, వైద్య వ్యయాలు, పనికి దూరమవడం కుటుంబాలపై ఆర్థిక భారాన్ని పెంచుతున్నాయి. దేశంలో 70 శాతానికి పైగా క్యాన్సర్ కేసులు ముదిరిన దశలోనే గుర్తిస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు.

ముందస్తు నివారణ చర్యలు అవసరం..

క్యాన్సర్ ముప్పును తగ్గించేందుకు నివారణ చర్యలు, ముందస్తు పరీక్షలు, మెరుగైన వైద్య సేవలు అత్యంత అవసరం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే రొమ్ము, గర్భాశయ ముఖద్వార, నోటి క్యాన్సర్లకు సంబంధించిన పరీక్షలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు. పొగాకు నియంత్రణ, హెచ్‌పీవీ టీకా కార్యక్రమాలను విస్తరించడం కూడా కీలకం. ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాల్లో ప్రాథమిక పరీక్షలు, చికిత్స అందిస్తూ వాటిని పెద్ద క్యాన్సర్ ఆసుపత్రులతో అనుసంధానించే విధానం అమలు చేస్తే రోగులకు సకాలంలో వైద్యం అందే అవకాశం ఉంటుంది. క్యాన్సర్ అనేది కేవలం వయసు లేదా జీవనశైలికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. లింగం, వయసు, నివాస ప్రాంతం, అవగాహన, వైద్య ఖర్చులను భరించే సామర్థ్యం వంటి అంశాలు కూడా వ్యాధి నిర్ధారణ, చికిత్సపై ప్రభావం చూపుతాయని నిపుణులు తెలియజేస్తున్నారు

శీతాకాలంలో అధికమయ్యే వాయు కాలుష్యం

ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త పడాల్సిందే

ఢిల్లీలో శీతాకాలంలో పెరిగే వాయు కాలుష్యం కళ్లలో మంట, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులకే పరిమితం కాదు. గాలిలోని సూక్ష్మ కాలుష్య కణాలు ఊపిరితిత్తుల్లోకి లోతుగా చేరి వాపును కలిగించడంతోపాటు గుండెపైనా ప్రభావం చూపుతాయి. కాలుష్య గాలిని సిగరెట్ పొగతో పోల్చినప్పటికీ, 15 రోజుల కాలుష్య ప్రభావాన్ని నిర్దిష్ట సంఖ్యలో సిగరెట్లు తాగడంతో సమానంగా లెక్కించడానికి శాస్త్రీయ ఆధారాలు లేవు. పీఎం 2.5, పీఎం 10 కణాలు, నైట్రోజన్ డయాక్సైడ్, ఓజోన్ వంటి కాలుష్య పదార్థాలు శ్వాసకోశాన్ని దెబ్బతీస్తాయి. వాహనాల పొగ, పరిశ్రమలు, నిర్మాణ దుమ్ము, చెత్తను కాల్చడం వంటివి కాలుష్యానికి ప్రధాన కారణాలు. శీతాకాలంలో వాతావరణ పరిస్థితుల వల్ల ఇవి భూమికి దగ్గరగా పేరుకుపోతాయి. కాలుష్య ప్రభావం వ్యక్తి ఆరోగ్యం, వయస్సు, ఇప్పటికే ఉన్న వ్యాధులు, కాలుష్యానికి గురయ్యే సమయంపై ఆధారపడి ఉంటుంది.

అధిక కాలుష్యానికి గురైతే కనిపించే లక్షణాలు..

మొదటి మూడు రోజుల్లో కళ్లలో ఎర్రదనం, దురద, నీరు కారడం, తుమ్ములు, గొంతునొప్పి, దగ్గు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. నాలుగు నుంచి ఏడు రోజుల పాటు కాలుష్యానికి గురైతే దగ్గు, పిల్లికూతలు, ఛాతీలో అసౌకర్యం, ఆయాసం పెరుగుతుంది.

ఉబ్బసం, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారిలో సమస్యలు తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది.

ఢిల్లీలోని ఎయిమ్స్ నిర్వహించిన అధ్యయనంలో స్వల్పకాలిక కాలుష్య ప్రభావానికి, తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో అత్యవసర విభాగానికి వచ్చే సందర్భాలకు మధ్య సంబంధం ఉన్నట్లు గుర్తించారు. 8 నుంచి 15 రోజుల పాటు కాలుష్యానికి గురైతే శ్వాసకోశంలో వాపు కొనసాగుతుంది. సూక్ష్మ కణాలు రక్తనాళాలు, గుండె పనితీరుపైనా ప్రభావం చూపి గుండెపోటు, పక్షవాతం ప్రమాదాన్ని పెంచుతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి.

వీరికి ప్రమాదం ఎక్కువ..

పిల్లలు, వృద్ధులు, ఉబ్బసం లేదా సీఓపీడీ ఉన్నవారు, గుండె జబ్బులతో బాధపడేవారు, గర్భిణులు కాలుష్య ప్రభావానికి ఎక్కువగా గురయ్యే అవకాశం ఉంటుంది. పిల్లల్లో ఊపిరితిత్తులు ఇంకా అభివృద్ధి చెందుతుండడం, వృద్ధుల్లో ఇతర ఆరోగ్య సమస్యలు ఉండడం ఇందుకు కారణాలు. అయితే 15 రోజుల కాలుష్య ప్రభావం వల్ల ప్రతి ఒక్కరికీ శాశ్వత ఊపిరితిత్తుల నష్టం జరుగుతుందని చెప్పలేం. కొందరిలో కొన్ని గంటల్లోనే లక్షణాలు కనిపిస్తే, మరికొందరిలో వెంటనే మార్పులు కనిపించవు. లక్షణాలు లేకపోవడం వల్ల కాలుష్యం హానికరం కాదని భావించకూడదు.

ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి..

కాలుష్యం నుంచి రక్షణ కోసం ప్రతిరోజూ గాలి నాణ్యత సూచీని పరిశీలించి, స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు బయటకు వెళ్లడం తగ్గించాలి. పరుగెత్తడం, సైక్లింగ్, తీవ్రమైన వ్యాయామాలను ఇంట్లోనే చేయాలి.

బయటకు వెళ్లాల్సి వస్తే ఎన్95 మాస్క్ ధరించడం మంచిది. ఇంట్లో కిటికీలు మూసి ఉంచడం, గాలి శుద్ధి పరికరాలు ఉపయోగించడం, పొగతాగడం, అగరబత్తుల పొగను నివారించడం కూడా ఉపయోగకరం. శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు సూచించిన మందులను అందుబాటులో ఉంచుకోవాలి. తీవ్రమైన ఆయాసం, ఛాతినొప్పి, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందాలి. స్వచ్ఛమైన గాలి ఊపిరితిత్తులు, గుండె ఆరోగ్యానికి ఎంతో అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీత అంతం - మా పంతం

ఈసారి ఓటర్లు పెరిగారు - 6 లక్షలకు చేరుకున్న ఎమ్మెల్సీ ఓటు దరఖాస్తులు

హైదరాబాద్: రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలకు ఎమ్మెల్సీల ఎన్నిక ప్రక్రియ ఊపందుకుంది. రెండు నెలల క్రితం ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. మొన్నటి వరకు 2.5 లక్షలుగా ఉన్న దరఖాస్తులు రెండు వారాల్లోనే 6 లక్షలకు చేరుకున్నాయి. కాగా ఎన్నికల అధికారులు దీనిపై ముమ్మరంగా ప్రచారం చేశారు. మరికొన్ని రోజుల్లో తుది జాబితా విడదల అవ్వనుంది. ప్రస్తుతం కొనసాగుతున్న ఎమ్మెల్సీ పదవికాలం మార్చి 29, 2027న ముగియనుంది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించాయి.తుది జాబితా విడుదల అప్పుడే!రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నెల 25వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించనుంది. తుది ఓటర్ల జాబితాను డిసెంబర్ 30న ముద్రిస్తారు. ఎన్నికల షెడ్యూల్‌ను జనవరి మొదటి వారంలో విడుదల చేయనున్నట్లు సమాచారం. తుది ఓటర్ల జాబితా తర్వాత దరఖాస్తులను పరిశీలించి, ఆమోదించిన దరఖాస్తులతో మరో రెండు అనుబంధ ఓటర్ల జాబితాలను సిద్ధం చేస్తారని అధికారులు చెబుతున్నారు.రికార్డు స్థాయిలో ఓటరు నమోదుగత ఎన్నికల్లో మూడు ఉమ్మడి జిల్లాల్లో అంటే ప్రస్తుత 9 జిల్లాల్లో 156 మండలాల నుంచి 5 లక్షల మంది ఓటర్లుగా నమోదు



చేసుకున్నారు. ఇప్పుడు ఓటర్ల జాబితాలో అదనంగా లక్ష నుంచి రెండు లక్షల మంది చేరే సూచనలు ఉన్నాయని రాజకీయ పార్టీలు అంచనా వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు ఓటరు నమోదు దరఖాస్తులపై నిఘాను పెంచారు. 6 లక్షల దరఖాస్తుల్లో ఇప్పటి వరకు కేవలం 2,57,309 దరఖాస్తులు మాత్రమే ఆమోదించారు. 6,330 దరఖాస్తులు తిరస్కరించగా, 3.35 లక్షలు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.అప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చుఈ నెల 6 వరకు అందిన దరఖాస్తులను పరిశీలించి, 25వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించనున్నట్లు సుదర్శన్ రెడ్డి ఇటీవల తెలిపారు. ముసాయిదా జాబితా ప్రచురించిన తర్వాత ఈ నెల 25 నుంచి డిసెంబరు 10 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల సమయంలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని వెల్లడించారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిశీలించి వచ్చే నెల 30న పట్టభద్రుల ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తామన్నారు. తుది జాబితా ప్రకటించిన తర్వాత నామినేషన్ల గడువు చివరి రోజు వరకు కూడా గ్రాడ్యుయేట్లు ఓటు కోసం దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉందని సీఈవో సుదర్శన్ రెడ్డి వివరించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ, కాంగ్రెస్? పార్టీలు వారి అభ్యర్థులను ఇదివరకే ఎంపిక చేశాయి. బీఆర్?ఎస్? నుంచి ఇంకా ఎవరినీ బరిలో నిలపలేదు. బీజేపీ నుంచి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడైన ఎన్?.రాంచందర్?రావును ఖరారు చేసినట్లు తెలిసింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా ఆయనను ఎంపిక చేసినట్లు సమాచారం. మరికొన్ని రోజుల్లో ఆయన పేరును పార్టీ అధికారికంగా ప్రకటించనుంది.

సజ్జనార్ ఆస్తుల కొనుగోళ్లపై విచారణ జరిపించాలి



హైదరాబాద్, నవంబరు 15: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ రాశారు. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసుపై కీలక విషయాలను ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెలుగులోకి వచ్చిన ఫోన్ ట్యాపింగ్ కుంభకోణంలో పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, వీఐపీలు, ఇతర కీలక వ్యక్తుల ఫోన్లపై నిఘా పెట్టినట్లు ఆరోపణలు వచ్చాయని పేర్కొన్నారు.ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో పాటు, సజ్జనార్, రామకృష్ణారావు సహా పలువురు ఉన్నతాధికారుల ప్రమేయంపై ఆరోపణలు వచ్చినప్పటికీ, దర్యాప్తు పురోగతి, దాని దిశపై ఇంకా అనేక ప్రశ్నలు మిగిలే ఉన్నాయని రాజాసింగ్ చెప్పుకొచ్చారు. ఈ దర్యాప్తు అసలు లక్ష్యం నుంచి పక్కదారి పట్టిందనే తీవ్రమైన అందోళనలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. అప్పటి పోలీస్ కమిషనర్ సజ్జనార్ పాత్రపైనా, ఈ కేసులోని అన్ని అంశాలపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిగిందా..? లేదా అన్నదానిపైనా అనేక ఆరోపణలు, ప్రశ్నలు తలెత్తుతున్నాయని చెప్పారు. అనుమానాలకు తావివ్వకుండా ఈ అంశాలపై స్వతంత్రంగా, పారదర్శకంగా విచారణ జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు.

బాయిలర్ల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

అక్రమ అండాల సేకరణ వ్యవహారంలో దర్యాప్తు ముమ్మరం - ఒక్కో మహిళకు రూ.65 వేలు!

హైదరాబాద్, నవంబర్10: రాష్ట్రంలో బాయిలర్ల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బాయిలర్ల సర్టిఫికెట్ల గడువు మరో మూడు నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం తెలంగాణ ప్రభుత్వం జీవో నంబర్ 465 జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ఉత్తర్వుల్లో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం చూపిందని వివరించింది. దీంతో ఇంధన వినియోగాన్ని సమర్థంగా నిర్వహించేందుకు ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తున్నట్లు తెలిపింది.100 టన్నులు, అంతకంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న బాయిలర్లకు ఈ వెసులుబాటు వర్తిస్తుందని పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో విద్యుత్ కేంద్రాలు, చమురు, గ్యాస్ పరిశ్రమలకు ఊరట కలిగిస్తుంది. అలాగే పెట్రోలియం రిఫైనరీలు, పెట్రోకెమికల్‌తోపాటు ఎరువుల పరిశ్రమలకు వెసులుబాటు కల్పిస్తుంది. 2026, నవంబర్ 30వ తేదీ వరకు మాత్రమే గతంలో విడుదల చేసిన నోటిఫికేషన్ అమలు కానుంది. ఆరు నెలల్లో సర్టిఫికెట్ గడువు ముగిసే బాయిలర్లకు మూడు నెలల పొడిగింపు ఇచ్చింది. భద్రతా ప్రమాణాలు, సాంకేతిక తనిఖీలు మాత్రం తప్పనిసరి అని జారీ చేసిన జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది.

హైదరాబాద్: అండాల సేకరణ అక్రమ వ్యవహారంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్‌వోల ఫిర్యాదుల మేరకు జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, మియాపూర్, మహంకాళి, మలక్‌పేట పోలీసు స్టేషన్లలో 5 ఐఎఫ్ఆర్‌లు నమోదు చేశారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లినిక్స్ నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి మహిళలను హైదరాబాద్‌కు తీసుకొచ్చి అండాల దానానికి ప్రలోభపెట్టినట్లు విచారణలో గుర్తించారు.ఒక్కో మహిళకు రూ.30 వేల ఇస్తామని ఆశ చూపి ఈ ప్రక్రియకు ఒప్పించినట్లు ఆరోపణ లున్నాయి. అంతేకాకుండా వైద్యుల పర్యవేక్షణ లేకుండానే మహిళలకు హార్మోన్ ఇంజెక్షన్లు ఇచ్చినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో మహిళలను తీసుకొచ్చే ఫెసిలిటేటర్లతోనూ ప్రత్యేక ఒప్పందాలు చేసుకున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఒక్కో మహిళను తీసుకొస్తే రూ.65



వేల వరకు చెల్లించేలా ఒప్పందాలు చేసుకోగా అండాల సంఖ్య, నాణ్యత తగ్గితే ఫెసిలిటేటర్లకు చెల్లించాల్సిన మొత్తంలో 50 శాతం కోత విధించేలా నిబంధనలు పెట్టినట్లు గుర్తించారు. మొత్తం 66 మంది మహిళల నుంచి అండాల సేకరణ చేసినట్లుగా తెలుస్తున్నా, అధికారులకు మాత్రం 47 మంది మహిళలకు సంబంధించిన రికార్డులే లభించాయి. మిగిలిన 19 మంది మహిళల వివరాలను ఏఆర్‌టీ బ్యాంక్ దాచిపెట్టినట్లు దర్యాప్తులో తేలింది. ఇప్పటికే ఈ వ్యవహారంలో మల్కాజిగిరి పోలీసులు మూడు కేసులు నమోదు చేసి, ఎనిమిది మంది నిందితులను అరెస్ట్ చేశారు. భారతీయ న్యాయ సంహితతోపాటు ఏఆర్‌టీ చట్టం కింద కేసులు నమోదు చేశారు. తాజాగా మరో ఐదు కేసులు నమోదుకావడంతో ఈ అక్రమ దందాలో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది. పరారీలో ఉన్న ఇతర నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.క్రమ అండాల సేకరణ వ్యవహారాన్ని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ అత్యంత తీవ్రంగా పరిగణిస్తూ విచారణను కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం మహిళా కమిషన్ ఎదుట హాజరుకావాలని 8 ఏఆర్‌టీ కేంద్రాలు, అండాల బ్యాంకులకు నోటీసులు జారీ చేయగా, ఆయా సంస్థల ప్రతినిధులు విచారణకు హాజరయ్యారు. ఆ సంస్థల యాజమాన్యాలు స్వయంగా విచారణకు హాజరు కావాలని కమిషన్ స్పష్టంగా ఆదేశించినప్పటికీ, కొన్ని కేంద్రాల నుంచి కేవలం ప్రతినిధులు, నిబ్బంది మాత్రమే హాజరుకావడంపై ఛైర్?పర్సన్ నేరెళ్ల శారద తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి విచారణ తేదీన తప్పనిసరిగా యాజమాన్యాలు వ్యక్తిగతంగా హాజరవుతామని హామీ ఇవ్వడంతో విచారణను వాయిదా వేశారు.శుక్రవారం విచారణలో ఆయా ఏఆర్‌టీ కేంద్రాలు, అండాల బ్యాంకులు సమర్పించిన నివేదికలు, రికార్డులు, డోనర్ల వివరాలను కమిషన్ క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ సందర్భంగా డోనర్ల వివరాల్లో పలు అవకతవకలు, అనుమానాస్పద అంశాలు వెలుగులోకి వచ్చినట్లు ఛైర్?పర్సన్? తెలిపారు. సమర్పించిన వివరాల ప్రకారం సుమారు 90 శాతం మంది డోనర్లు ఇతర రాష్ట్రాలకు చెందినవారని ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద పేర్కొన్నారు. అండాల దానం చేయడానికి వస్తున్నారని ఆయ ఏఆర్?టీ కేంద్రాలు, అండాల బ్యాంకులు పేర్కొనడం ఆశ్చర్యకరం కలిగించడమే కాకుండా అనేక అనుమానాలకు తావిస్తోందని శారద తెలిపారు.

ఈ-సిగరెట్ల అక్రమ దందాపై ఈగల్ ఫోర్స్ ఉక్కుపాదం! - ఈగల్ డీఎస్పీ

హైదరాబాద్ : హైదరాబాద్‌లో యువత, టీనేజర్లను లక్ష్యంగా చేసుకొని సాగుతున్న నిషేధిత ఈ-సిగరెట్ల అక్రమ దందాపై ఈగల్ ఫోర్స్ ఉక్కుపాదం మోపుతోంది. రాయదుర్గంలోని ఓ అవుట్‌లెట్‌పై దాడిచేసి భారీగా నిషేధిత వేప్స్, విదేశీ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. పన్నులు ఎగ్గొట్టి చైనా నుంచి అక్రమంగా దిగుమతి చేసుకుంటూ ర్యాపిడో, ఉబర్, ఓలా వంటి యాప్‌ల ద్వారా గుట్టుచప్పుడు కాకుండా డెలివరీ చేస్తున్నట్లు గుర్తించామని ఈగల్ డీఎస్పీ మధు మోహన్?రెడ్డి తెలిపారు. ఈ అక్రమ దందాపై ఈటీవీ భారత్ ముఖాముఖిలో అనేక వివరాలు వెల్లడించారు. 2019 లో కేంద్ర ప్రభుత్వం వేప్స్, ఈ-సిగరెట్లపై నిషేధం విధించింది. ఈజీ మనీ కోసం కొంతమంది వ్యక్తులు వీటిని చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. గచ్చిబౌలి, మాదాపూర్, రాయదుర్గం లాంటి ప్రాంతాల్లో



కేరళంకు చెందిన వ్యక్తులు కూల్?డ్రింక్?లు, పెర్?ఫ్యూమ్? షాపుల మాటున వేప్స్, ఈ-సిగరెట్ల దందా పకడ్బందీగా నడుపుతున్నట్లుగా గుర్తించాం. ఆయా షాపులకు సంబంధించి ప్రత్యేక వాట్సప్? గ్రూప్?ను క్రియేట్? చేసుకొని, ఆ గ్రూపులో కస్టమర్లను యాడ్? చేసుకుంటున్నారు. వేప్స్, ఈ-సిగరెట్ల కొత్త స్టాక్? వివరాలు ఆ గ్రూప్?లో పోస్ట్ చేస్తారు. రోజుకో ఫ్లేవర్? ఉందంటూ ఆ గ్రూప్?లో ఎక్కువగా ఉన్న టీనేజర్లను ఆకర్షిస్తున్నారు. కొన్ని షాపులోనే అమ్మకాలు చేస్తుండగా, మరికొన్ని వాట్సప్ ద్వారా ఆర్డర్ తీసుకుని కస్టమర్ లొకేషన్‌కు పోర్టర్ ద్వారా, ర్యాపిడో, ఉబర్ ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నట్లు తెలిసింది. పన్నులు చెల్లించకుండా అక్రమమార్గంలో దందా చేస్తున్నారు. మామూలు సిగరెట్ కంటే నాలుగు రెట్ల హానికరమైన నికోటిన్ కలిగి ఉండే ఈ-సిగరెట్ల వల్ల యువత ఆరోగ్యానిచెందిన వారు ఎక్కువగా దుబాయిలో ఉంటారు.విస్తరించి ఉన్నట్లుగా తెలుస్తోంది. ఎలాంటి టాక్స్? లేకుండా అక్రమ వ్యాపారం జరుగుతోంది. ఆ బ్యాంకు అకౌంట్లను ఫ్రీజ్? చేస్తున్నాం. ఈ దందా చేసే వారిపై దృష్టి పెడుతున్నాం.

కల్లం మోడ్రన్ రైస్ మిల్స్‌కు ఈడీ షాక్.. రూ.18.33 కోట్ల ఆస్తులు అటాచ్

హైదరాబాద్, నవంబరు 10: కల్లం మోడ్రన్ రైస్ మిల్స్ కేసులో ఈడీ అధికారులు చర్యలు చేపట్టారు. కల్లం పేరిరెడ్డి, కుటుంబ సభ్యులు, అనుచరుల ఆస్తులపై కొరడా ఝుళిపించారు. రూ.18.33 కోట్ల విలువైన స్థిరాస్తులను ఈడీ అధికారులు అటాచ్ చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఆస్తులను జప్తు చేశారు. బ్యాంకు రుణాల మోసం కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద చర్యలు తీసుకున్నారు. 2010 - 2013 మధ్య ఎస్‌బీహెచ్ నుంచి రూ.24.57 కోట్ల రుణాలను ఈ గ్రూపు సంస్థలు పొందిన విషయం తెలిసిందే. నకిలీ, ఫోర్జరీ ఆస్తిపత్రాలను తనఖాగా కల్లం మోడ్రన్ రైస్ మిల్స్ పెట్టి రుణాలు పొందినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.బ్యాంకుకు రూ.18.33 కోట్ల నష్టం కలిగించినట్లు కల్లం మోడ్రన్ రైస్ మిల్స్‌పై ఆరోపణలు ఉన్నాయి. కల్లం మోడ్రన్ రైస్ మిల్స్, శ్రీ రామబ్రహ్మ మోడ్రన్ రైస్ మిల్స్, శ్రీ వినాయక ట్రేడర్స్ పేరుతో రుణాలు తీసుకున్నట్లు ఈడీ అధికారుల దర్యాప్తులో తేలింది. బంధువులు, ఉద్యోగులు, అనుచరుల పేర్లతో సుమారు 26 సంస్థలను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. మూడు సంస్థల క్యాష్ క్రెడిట్ ఖాతాల నుంచి రూ.23.81 కోట్ల నగదును ఉపసంహరించినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది. కార్మికులు, అకౌంటెంట్లు, కల్లం పేరిరెడ్డి పేర్లతో నగదు విత్‌డ్రా చేసినట్లు గుర్తించారు. రుణాల సొమ్ముతోనే పలు స్థిరాస్తులను కొనుగోళ్లు చేసినట్లు దర్యాప్తులో ఈడీ అధికారులు వెల్లడించారు. బంధువులు, అనుచరుల పేర్లకు ఎలాంటి నగదు చెల్లించకుండానే ఆస్తులను బదిలీ చేసినట్లు తెలిపారు.



ఏపీలో తెలంగాణ ఐపీఎస్ అధికారి రాజీవ్ హనుమంతుకు రోడ్డు ప్రమాదం



నెల్లూరు జిల్లా :తెలంగాణ రెవెన్యూ, స్టాంప్‌లు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ, 2012 బ్యాచ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ హనుమంతు ప్రయాణిస్తున్న కారు ఆంధ్రప్రదేశ్‌లో రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఆయనతో పాటు కుటుంబసభ్యులు గాయపడ్డారు. నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం చాపరాళ్లపల్లి సమీపంలోని 565వ నంబర్ జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది.రాజీవ్ హనుమంతు తన కుటుంబసభ్యులతో కలిసి కారులో తిరుమల శ్రీవారి దర్శనం ముగించుకుని శ్రీశైలం వెళ్తుండగా, మార్గమధ్యంలో వారి కారు ఎదురుగా వచ్చిన ఓ స్కూల్ వ్యాన్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న రాజీవ్ హనుమంతు, ఆయన కుటుంబసభ్యులు గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు స్పందించి క్షతగాత్రులను తొలుత ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు.

కొండగట్టులో భారీ కుంభకోణం.. రూ.23 కోట్ల నిధులు గోల్‌మాల్?

కొండగట్టు :ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో కోట్ల రూపాయల నిధులు పక్కదారి పట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దాదాపు రూ.23 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు ఆడిట్ నివేదికలో తేలగా, ఈ వ్యవహారంపై ఏళ్ల తరబడి విచారణ ముందుకు సాగకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.2013-14 నుంచి 2017-18 మధ్య కాలంలో జరిగిన ఆడిట్‌లో ఈ భారీ వ్యత్యాసాలు బయటపడ్డాయి. తొలుత రూ.2.26 కోట్లుగా ఉన్న అభ్యంతరాలు, తదుపరి ఆడిట్‌లలో రూ.23 కోట్లకు చేరినట్లు తెలిసింది. హుండీ ద్వారా వచ్చిన డబ్బులు, ఆర్జిత సేవల టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయం పూర్తిగా ఖజానాకు జమ కాలేదని, ప్రసాదాల తయారీకి కొనుగోలు చేసిన సరుకుల లెక్కల్లోనూ భారీ తేడాలు ఉన్నాయని ఆడిట్ విభాగం స్పష్టం చేసింది. ఈ నిధుల దుర్వినియోగానికి ఆలయ ఉద్యోగులే బాధ్యులని తేల్చి చెప్పింది.ఈ అక్రమాలపై విచారణ జరపాలని 2022లోనే అప్పటి ఆలయ ఈవో ఉన్నతాధికారులకు లేఖ రాశారు. దీంతో వేములవాడ ఆలయ ఈవోను విచారణాధికారిగా నియమిస్తూ



అదే ఏడాది ఆగస్టులో ఆదేశాలు జారీ అయ్యాయి. 2025లో మరోసారి ఆదేశాలు ఇచ్చినా, విచారణ మాత్రం అంగుళం కూడా ముందుకు కదలలేదు. ఇటీవల విధుల్లో చేరిన ఓ కొత్త ఉద్యోగి ఈ ఫైల్‌ను గుర్తించి మళ్లీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.విచారణ నత్తనడకన సాగుతుండగానే, ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగుల్లో కొందరు పదోన్నతులు పొంది ఇతర ఆలయాలకు బదిలీ కావడం గమనార్హం. మరికొందరు ఎలాంటి చర్యలు లేకుండానే ఉద్యోగ విరమణ పొందారు. దేవాదాయ శాఖలోని కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగానే విచారణను ఆలస్యం చేస్తూ అవినీతిపరులను కాపాడుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఇదిలా ఉండగా, గత ఆగస్టులో ఇదే ఆలయంలో రూ.49.29 లక్షల నిధుల దుర్వినియోగానికి సంబంధించి నలుగురు ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. ఒకరిని ఉద్యోగం నుంచి తొలగించి, ముగ్గురి ఇంక్రిమెంట్లను నిలిపివేశారు. ప్రస్తుతం ఆలయంలో 60 ఏళ్ల తర్వాత చారిత్రాత్మక చందనోత్సవం నవంబర్ 16 నుంచి జరగనున్న తరుణంలో ఈ భారీ కుంభకోణం మళ్లీ తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది.

పాక్ ఆటగాళ్ల ముందే భారత కుర్రాళ్ల అగ్రెసివ్ సెలబ్రేషన్స్.. మైదానంలో రచ్చ





చేతిలో ఒక్క వికెట్ .. చివరి బంతికి మూడు పరుగులు కావాలి.. ప్రత్యర్థి పాకిస్థాన్.. ఇలాంటి ఉత్కంఠభరిత పరిస్థితుల్లోనూ భారత యువ ఆటగాడు మోహిత్ ఉల్వా ఏమాత్రం ఒత్తిడికి గురికాలేదు. చివరి బంతిని బౌండరీకి తరలించి భారత్‌కు అద్భుత విజయాన్ని అందించాడు. అండర్-19 ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌ను ఓడించిన భారత జట్టు సంబరాలు మిన్నంటాయి. భారత్ అండర్-19 జట్టు పాకిస్థాన్‌పై అద్భుత విజయంతో ఆసియా కప్‌ను అందుకుంది. ఒమన్‌లోని అల్ అమరత్ మైదానంలో శనివారం జరిగిన ఫైనల్ పోరులో చివరి బంతి వరకు ఉత్కంఠ కొనసాగింది. 338 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ఒక దశలో ఓటమి అంచుకు చేరింది. 252 పరుగులకే ఎనిమిది వికెట్లు కోల్పోవడంతో పాకిస్థాన్ విజయం దాదాపు ఖాయమని అనిపించింది. కానీ చివరి వరకు పోరాడిన భారత కుర్రాళ్లు మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశారు. చివరి బంతికి మూడు పరుగులు కావాల్సిన సమయంలో మోహిత్ ఉల్వా బౌండరీ బాది భారత్‌కు ఒక్క వికెట్ తేడాతో విజయాన్ని అందించాడు. దీంతో భారత్ తొమ్మిదోసారి అండర్-19 ఆసియా కప్ టైటిల్‌ను గెలుచుకుంది.ఓటమి అంచు నుంచి గెలుపు వైపుభారత్ ఇన్నింగ్స్‌లో ఆర్యవీర్ సెహ్వాగ్ 58 పరుగులు, కెప్టెన్ లక్ష్య రైచందాని 80 పరుగులతో జట్టుకు మంచి ఆరంభం ఇచ్చారు. అయితే మధ్య ఓవర్లలో వరుసగా వికెట్లు పడటంతో భారత్ కష్టాల్లో పడింది. ఈ సమయంలో మనాల్ చౌహాన్, మోహిత్ ఉల్వా జట్టును ఆదుకున్నారు. వీరిద్దరూ పాక్ బౌలర్లపై ఎదురుదాడికి దిగి పరుగుల వేగాన్ని పెంచారు. తొమ్మిదో వికెట్‌కు కీలక భాగస్వామ్యంతో భారత శిబిరంలో ఆశలు రేపారు. మనాల్ 47 పరుగులు చేసి ఔటయ్యే సమయానికి భారత్ ఇంకా విజయానికి 29 పరుగుల దూరంలో ఉంది. చేతిలో ఒక్క వికెట్ మాత్రమే ఉండటంతో పాకిస్థాన్ ఆటగాళ్లు విజయంపై ధీమాగా కనిపించారు.మనాల్ ఔటైనా మోహిత్ మాత్రం ఒత్తిడికి గురికాలేదు. మరోవైపు చివరి బ్యాటర్ సి. వెంకట కూడా అతడికి అండగా నిలిచాడు. మోహిత్ వరుసగా బౌండరీలు బాదుతూ భారత్‌ను విజయానికి చేరువ చేశాడు. చివరి ఓవర్‌లో భారత్‌కు ఎనిమిది పరుగులు అవసరమయ్యాయి. పాకిస్థాన్ కెప్టెన్ అహ్మద్ హుస్సేన్ చేతికి బంతి ఇచ్చాడు. అది బౌండరీ దాటడంతో భారత ఆటగాళ్ల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మోహిత్ 26 బంతుల్లో 49 పరుగులతో అజేయంగా నిలిచాడు. వెంకట 11 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు.

కోహ్లీతో మాట్లాడిన తర్వాతే రిటైర్మెంట్ నిర్ణయం.. కేన్ మామా ఇంట్రెస్టింగ్ కామెంట్స్



అంతర్జాతీయ క్రికెట్‌లో తమదైన ముద్ర వేసిన ఇద్దరు దిగ్గజాలు విరాట్ కోహ్లీ కేన్ విలియమ్సన్ . మైదానంలో ప్రత్యర్థులుగా తలపడినప్పటికీ వ్యక్తిగతంగా వీరిద్దరి మధ్య మంచి స్నేహం ఉంది. తాజాగా తన అంతర్జాతీయ క్రికెట్ రిటైర్మెంట్ నిర్ణయం వెనుక కోహ్లీతో జరిగిన సంభాషణ కీలకంగా మారిందని న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ వెల్లడించాడు. ఈ ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకునే ముందు కోహ్లీతో మాట్లాడినట్లు తెలిపాడు.

రిటైర్మెంట్‌కు ముందు కోహ్లీతో ప్రత్యేక సంభాషణ..!

'బిట్వీన్ ది టూ బీర్స్' పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన విలియమ్సన్.. తనకు నమ్మకమైన వ్యక్తులతో రిటైర్మెంట్ గురించి చర్చించినట్లు చెప్పాడు. ఈ క్రమంలో ప్రకటన చేయడానికి ఒక రోజు ముందు విరాట్ కోహ్లీతో ఫోన్‌లో మాట్లాడినట్లు వెల్లడించాడు.కోహ్లీతో జరిగిన సంభాషణ తనకు అద్దంలో చూసుకున్న అనుభూతిని కలిగించిందని పేర్కొన్నాడు. ఇన్నేళ్ల క్రికెట్ ప్రయాణంలో ఎదుర్కొన్న అనుభవాలు, వ్యక్తిగత భావాలు, కెప్టెన్సీ బాధ్యతల గురించి ఇద్దరూ చర్చించుకున్నట్లు వివరించాడు. ఆ సంభాషణ తర్వాత తన భార్య హోటల్ గదిలోకి వచ్చినప్పుడు.. ఇక రిటైర్మెంట్ ప్రకటించాల్సిన సమయం వచ్చిందని చెప్పినట్లు విలియమ్సన్ గుర్తుచేసుకున్నాడు.

మా ఇద్దరి జీవిత పయాణం ఒకేలా సాగింది..!

విరాట్ కోహ్లీతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేన్ తెలిపాడు. ఇద్దరూ దాదాపు ఒకే కాలంలో అంతర్జాతీయ క్రికెట్‌లో ఎదిగారని, కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టారని చెప్పాడు. అంతేకాకుండా ఇద్దరికీ ఒకే సమయంలో పిల్లలు కలగడం వంటి వ్యక్తిగత అనుభవాలు కూడా ఉన్నాయని వెల్లడించాడు.తన జట్టులోని ఆటగాళ్లతోనూ కొన్ని విషయాలు పంచుకోవచ్చని, కానీ తనలాంటి పరిస్థితులను ఇన్నేళ్లపాటు అనుభవించిన వ్యక్తితో మాట్లాడటం ప్రత్యేకమని పేర్కొన్నాడు. కోహ్లీతో ఎలాంటి సంకోచం లేకుండా తన మనసులోని భావాలను పంచుకోగలిగానని వివరించాడు.10 వేల టెస్ట్ పరుగుల లక్ష్యం కోసం ఆడలేదు..!తన టెస్ట్ కెరీర్‌లో 10 వేల పరుగుల మైలురాయిని అందుకోవాలనే వ్యక్తిగత లక్ష్యం ఎప్పుడూ లేదని విలియమ్సన్ స్పష్టం చేశాడు. ఆ సంఖ్య కోసం క్రికెట్ ఆడలేదని తెలిపాడు. తన దృష్టిలో విజయవంతమైన కెరీర్ అంటే కేవలం పరుగులు, సెంచరీలు, బ్యాటింగ్ సగటులు మాత్రమే కాదని అభిప్రాయపడ్డాడు.ఒక దశలో ఆటపై ఉన్న సహజమైన ఆసక్తి తగ్గి, ఇతరుల కోసం లేదా రికార్డుల కోసం ఆడుతున్నామనే భావన కలిగితే ఆ విషయాన్ని గుర్తించాలని కోహ్లీతో జరిగిన చర్చ తనకు స్పష్టం చేసిందని తెలిపాడు.కోహ్లీ కంటే ఎక్కువ టెస్ట్ పరుగులు చేసిన విలియమ్సన్..!కేన్ విలియమ్సన్ తన టెస్ట్ కెరీర్‌లో 9,515 పరుగులు సాధించాడు. విరాట్ కోహ్లీ 9,230 పరుగులు చేశాడు. ఇక వన్డేల్లో విలియమ్సన్ ఖాతాలో 7,256 పరుగులు ఉన్నాయి. టీ20ల్లో 2,775 పరుగులు సాధించాడు.ప్రస్తుతం కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. గత ఏడాది ఇంగ్లండ్ పర్యటనకు ముందు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఇద్దరు దిగ్గజాల మధ్య ఉన్న స్నేహం, ఒకరి అనుభవాలు మరొకరికి ఎలా ఉపయోగపడ్డాయో విలియమ్సన్ వ్యాఖ్యలు తెలియజేస్తున్నాయి.

నరాలు తెగే ఉత్కంఠ.. చివరి బాల్‌కు ఫోర్..



క్రికెట్ అభిమానులకు అసలైన మజాను పంచుతూ, నరాలు తెగే ఉత్కంఠ మధ్య సాగిన అండర్-19 వన్డే ఆసియా కప్ ఫైనల్‌లో భారత కుర్రాళ్లు అద్భుతం చేశారు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన తుది పోరులో టీమిండియా ఒక్క వికెట్ తేడాతో సంచలన విజయం సాధించి ట్రోఫీని ముద్దాడింది. ఓటమి అంచుల దాకా వెళ్లి, ఆఖరి బంతికి ఫోర్ బాదడం ద్వారా భారత్ సాధించిన ఈ చారిత్రాత్మక గెలుపు ఇప్పుడు క్రీడా ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది. ఫైనల్ పోరులో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ భారీ స్కోరు సాధించి, భారత్ ముందు 338 పరుగుల కొండంత లక్ష్యాన్ని ఉంచింది. ఫైనల్ వంటి కీలక మ్యాచ్‌లో ఇంత పెద్ద టార్గెట్‌ను ఛేదించడం అంటే సాధారణ విషయం కాదు. మ్యాచ్ చివరి ఓవర్ వరకు హోరాహోరీగా సాగింది. సరిగ్గా 50వ ఓవర్ చివరి బంతికి భారత్ విజయానికి 3 పరుగులు అవసరమయ్యాయి. చేతిలో ఉన్నది ఒకే ఒక్క వికెట్.. స్టేడియంలో అంతా నిశ్శబ్దం..హీరోగా నిలిచిన మోహిత్‌ఆ ఒత్తిడి సమయంలో క్రీజులో ఉన్న భారత బ్యాటర్ మోహిత్ అద్భుతమైన తెగువ చూపించాడు. కేవలం 26 బంతుల్లోనే 49 పరుగులతో (నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడిన మోహిత్, ఆఖరి బంతిని బౌండరీకి తరలించాడు. బంతి బౌండరీ లైన్ దాటగానే భారత శిబిరంలో సంబరాలు అంబరాన్నంటాయి. అప్పటివరకు గెలుపు తమదేనని భావించిన పాకిస్థాన్ ఆటగాళ్లు ఒక్కసారిగా షాక్‌కు గురై నిరాశలో మునిగిపోయారు.దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఉద్యోగం పోయిందా? నో టెన్షన్.. ఎప్పటికీ డిమాండ్ ఉండే 8 వ్యాపారాలు



ఒకప్పుడు ఉద్యోగం అంటే జీవితం స్థిరపడిపోయినట్లే. కానీ నేటి ఆర్థిక పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) ప్రభావం ఉద్యోగాలపై పడుతోంది, ద్రవ్యోల్బణం పెరుగుతున్నా జీతాలు మాత్రం పెరగడం లేదు. ఇలాంటి తరుణంలో కేవలం ఒకే ఒక ఆదాయ వనరుపై ఆధారపడటం అత్యంత ప్రమాదకరమని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. రేపు ఏం జరుగుతుందో మనం నియంత్రించలేకపోవచ్చు. కానీ ఎలాంటి పరిస్థితులు వచ్చినా డిమాండ్ ఉండే పనులను ఎంచుకోవడం తెలివైన నిర్ణయం.ప్రపంచం మారుతున్నా, టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్నా కొన్ని మౌలిక అవసరాలు మాత్రం ఎప్పటికీ మారవు. ఆహారం, దుస్తులు, ఆరోగ్యం, విద్య వంటివి ఏ ూ× వచ్చినా, ఆర్థిక సంక్షోభం వచ్చినా, లాక్‌డౌన్‌లు వచ్చినా ప్రజలకు తప్పనిసరి. సరిగ్గా ఇలాంటి అవసరాల చుట్టూనే సక్సెస్ అయ్యే వ్యాపారాలను నిర్మించుకోవాలి. అయితే చాలా మంది వ్యాపారాన్ని కూడా ఒక ఉద్యోగం లాగే భావిస్తుంటారు. దీన్ని నివారించడానికి ట్రిప్ టెస్ట్ అనే ఒక పరీక్షను పరిగణనలోకి తీసుకోవాలి.ట్రిప్ టెస్ట్ అంటే ఏమిటి?మీకు ఒక వ్యాపారం ఉందనుకుందాం. మీరు రెండు వారాల పాటు పని చేయకుండా వెకేషన్‌కు వెళ్లారు. మీ ఫోన్, ల్యాప్‌టాప్ స్విచ్ఛాఫ్ చేసి, ఎవరికీ తెలియకుండా విశ్రాంతి తీసుకున్నారు. రెండు వారాల తర్వాత తిరిగి వచ్చి మీ బ్యాంక్ ఖాతాను తనిఖీ చేసినప్పుడు, మీకు డబ్బు వచ్చి ఉంటే అది నిజమైన వ్యాపారం. ఒకవేళ రాకపోతే, అది కేవలం మీరు స్వయంగా సృష్టించుకున్న ఒక ఉద్యోగం మాత్రమే. ఒక మొబైల్ రిపేర్ మెకానిక్ లేదా ట్యూషన్ టీచర్ రెండు వారాలు పని చేయకపోతే వారి ఆదాయం ఆగిపోతుంది. అంటే వారు ఒక సిస్టమ్‌ను నిర్మించకుండా, తమకు తామే ఒక ఉద్యోగాన్ని సృష్టించుకున్నారు. నిజమైన వ్యాపారం అంటే మీరు ఉన్నా లేకపోయినా ఒక పక్కా సిస్టమ్ పనిచేస్తూ, మీకు నిరంతరం ఆదాయాన్ని అందిస్తూ ఉండాలి. ఈ టెస్ట్‌ను పాస్ చేసే 8 వ్యాపార ఆలోచనలను ఇప్పుడు చూద్దాం.సాధారణ టిఫిన్ సర్వీస్ లా కాకుండా, క్లౌడ్ కిచెన్‌లు సిస్టమ్ ఆధారితమైనవి. మీరు వంట చేయరు, మీ చెఫ్ చేస్తారు. డెలివరీ భాగస్వాములు ఆహారాన్ని వినియోగదారులకు చేరవేస్తారు. ఒకే కిచెన్ సెటప్‌తో స్విగ్గీ, జొమాటో వంటి ప్లాట్‌ఫామ్‌లలో బహుళ బ్రాండ్‌లను నడపవచ్చు (ఉదాహరణకు, బిర్యానీ, మోమోస్, సలాడ్‌లు). మూడు నుండి ఐదు లక్షల పెట్టుబడితో చిన్న కిచెన్, ఇద్దరు చెఫ్‌లు, ప్యాకేజింగ్ సామగ్రితో దీన్ని ప్రారంభించవచ్చు. రెబెల్ ఫుడ్స్ (ఫాసోస్, బెహ్రూజ్ బిర్యానీ) వంటి కంపెనీలు ఈ మోడల్‌తో వేల కోట్ల విలువైన సంస్థలుగా ఎదిగాయి.ప్రతి ఇల్లు, ఆఫీస్, షాప్, హాస్పిటల్స్‌లో ఏసీలు సర్వసాధారణం. ఏసీల అమ్మకాలు పెరుగుతున్న కొద్దీ వాటి నిర్వహణ, సర్వీసింగ్ అవసరం కూడా పెరుగుతుంది. ఒక ఏసీకి సంవత్సరానికి కనీసం రెండుసార్లు సర్వీసింగ్ అవసరం. కేవలం రిపేర్లు కాకుండా, యాన్యువల్ మెయింటెనెన్స్ కాంట్రాక్టులు (ూవీజ) తీసుకోవడం ద్వారా నిరంతర ఆదాయాన్ని పొందవచ్చు. ఒక 200 మంది ూవీజ కస్టమర్ల నుండి సంవత్సరానికి సుమారు రూ.8 లక్షలు సంపాదించవచ్చు. చిన్న షాప్, ఇద్దరు ముగ్గురు టెక్నీషియన్లు, బేసిక్ టూల్ కిట్‌తో దీన్ని ప్రారంభించవచ్చు.

మీ బ్యాంక్ అకౌంట్‌పై లీన్ మార్క్ పడిందా..? సింపుల్‌గా ఇలా చేస్తే సమస్య తొలగిపోయినట్లే..

నేటి డిజిటల్ యుగంలో నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ ద్వారా ఎక్కువగా నగదు లావాదేవీలు జరుగుతున్నాయి. ఆన్‌లైన్ వల్ల ట్రాన్సాక్షన్లు ఎక్కువగా జరుగుతున్న తరుణంలో బ్యాంక్ ఖాతా ఫ్రీజ్ అవ్వడం లేదా లీన్ మార్క్ పడటం అనేది ఇటీవల కాలంలో మరింత ఎక్కువైంది. సైబర్ క్రైమ్‌కు పాల్పడేవారు, అనుమానాస్పద లావాదేవీలు, మ్యూల్ ఖాతాలు నిర్వహించేవారి అకౌంట్లే కాకుండా అపరిచితులతో జరిపిన లావాదేవీల కారణంగా అమాయకుల ఖాతాలు కూడా ఫ్రీజ్ అవుతున్నాయి. ఆన్‌లైన్ బెట్టింగ్స్ నిర్వహించేవారు, ఆ యాప్స్‌లలో లావాదేవీలు జరిపేవారి అకౌంట్లు కూడా ఇటీవల కాలంలో ఎక్కుగా ఫ్రీజ్ అవుతున్నాయి. ఈ సమస్యల వల్ల తమ ఖాతాల్లోని సొమ్ము నిలిచిపోవడం వల్ల అమాయక ప్రజలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. లీన్ మార్క్, మనీ ఫ్రీజ్ అంటే ఏమిటి? మళ్లీ డబ్బులు ఎలా పొందాలనేది చూద్దాం.లీన్ మార్క్ అంటే ఏంటి..?లీన్ మార్క్ అనేది ఒక బ్యాంక్ ఖాతాపై విధించే తాత్కాలిక నిషేధంగా చెప్పవచ్చు. ఈ మార్క్ పడితే మీ అకౌంట్లోని డబ్బును ఉపసంహరించుకోవడానికి లేదా బదిలీ చేయడానికి అనుమతి ఉండదు. చట్టపరమైన ఉత్తర్వులు, సైబర్ క్రైమ్ ఫిర్యాదులు, అనుమానాస్పద లావాదేవీల వల్ల ఇది జరుగుతుంది. మనీ ఫ్రీజ్ అంటే ఖాతా మొత్తం పూర్తిగా స్తంభింపజేయడం. దీనివల్ల మీకు అన్ని లావాదేవీలు నిలిచిపోతాయి. ఫ్రీజ్ అయిన బ్యాంక్ అకౌంట్‌ను మీరు అసలు ఎక్కడా ఉపయోగించలేరు. అనధికారిక యాప్‌ల ద్వారా లావాదేవీలు జరపడం, అపరిచితుల వ్యక్తులతో లావాదేవీలు నిర్వహించడం, తెలియకుండానే సైబర్ నేరగాళ్ల డబ్బును తమ ఖాతాల ద్వారా బదిలీ చేయడం, మోసపూరిత ఆఫర్లు బారిన పడి డబ్బులు పంపడం వల్ల మీ అకౌంట్ పూర్తిగా ఫ్రీజ్ అయ్యే అవకాశాలుంటాయి. ఒక సైబర్ క్రైమ్ కేసులో అనేక ఖాతాలు అనుమానిత జాబితాలోకి వస్తాయి. దీంతో మీకు సంబంధం లేపోయినా అకౌంట్లు ఫ్రీజ్ అయ్యే అవకాశాలుంటాయి



ఎలాంటి చర్యలు తీసుకోవాలిఒకసారి బ్యాంక్ ఖాతాపై లీన్ మార్క్ లేదా అది ఫ్రీజ్ అయినా పరిష్కరించుకోవడం చాలా కష్టంతో కూడుకున్న పనిగా చెప్పవచ్చు. బాధితులు బ్యాంకు అధికారులను సంప్రదించినప్పుడు సైబర్ క్రైమ్ విభాగాన్ని సంప్రదించమని సూచిస్తున్నారు. సైబర్ క్రైమ్ విభాగాన్ని సంప్రదించినప్పుడు "మీరు ఏదో క్రైమ్ చేసి ఉంటారు" అని అంటున్నారు. బ్యాంకులు, సైబర్ క్రైమ్ అధికారులు ఒకరిపై ఒకరు బాధ్యత నెట్టేయడంతో అకౌంట్లలో డబ్బులు నిలిచిపోయినవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ జాగ్రత్తలు తీసుకోండి..ం లేదా వారికి డబ్బు పంపడం చేయవద్దు

-ఎవరైనా అత్యవసరమని డబ్బు అడిగినా వారికి నగదు రూపంలో సహాయం చేయండి-పెద్ద మొత్తంలో డబ్బు లావాదేవీలు జరపాల్సి వచ్చినప్పుడు బ్యాంకులోకి వెళ్లి డిపాజిట్ చేయడం లేదా విత్‌డ్రా చేయడం వంటివి చేయండ-అనధికారిక లేదా అనుమానాస్పద మొబైల్ అప్లికేషన్లను ఉపయోగించి ఆర్థిక లావాదేవీలు జరపడం మానుకోండి

-సైబర్ క్రైమ్ మోసాల గురించి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండండి

మోత మోగిస్తున్న చికెన్, కోడిగుడ్ల ధరలు..



నాన్ వెజ్ ప్రియులకు పిడుగులాంటి వార్త. చికెన్, కోడిగుడ్ల ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఇటీవల దసరా, దీపావళి లాంటి వరుస పండుగల క్రమంలో డిమాండ్ వల్ల ధరలు పెరగ్గా.. ఇప్పటికీ అదే నా?యిలో కొనసాగుతున్నాయి. అయితే ఎల్‌నినో ప్రభావం వల్ల మేత కొరత, మేత ధరలు పెరగడం వల్ల రాబోయే రోజుల్లో కోడిగుడ్లు, చికెన్ ధరలు భారీగా పెరగనున్నట్లు పౌల్ట్రీ పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. డిసెంబర్ నాటికి ధరలు ఏకంగా 25 నుంచి 30 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నాయి. దీంతో రాబోయే రోజుల్లో నాన్‌వెజ్ ప్రియులకు ముద్ద దిగాలంటే జేబులకు చిల్లులు పడక తప్పని పరిస్థితి రానుందని తెలుస్తోంది.

ప్రస్తుత తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలివే..

-నవంబర్ 14వ తేదీన చికెన్ ధరలను పరిశీలిస్తే.. హైదరాబాద్‌లో కిలో స్కిన్‌లెస్ చికెన్ ధర రూ.252 వద్ద కొనసాగుతుండగా.. డ్రస్డ్ చికెన్ రూ.223, రిటైల్ లైవ్ బర్డ్ రూ.144, ఎక్స్ ఫారం లైవ్ బర్డ్ రూ.117కు లభిస్తున్నాయి

-తెలంగాణతో పోలిస్తే ఏపీలో చికెన్ ధరలు మరింత పెరిగాయి. విజయవాడ జోన్‌లో కిలో స్కిన్‌లెస్ చికెన్ ధర రూ.266, డ్రస్డ్ రూ.236, రిటైల్ లైవ్ బర్డ్ రూ.152, ఫారం దగ్గర లైవ్ బర్డ్ రూ.125గా కొనసాగుతోంది

కోడిగుడ్ల రేట్లు ఎలా ఉన్నాయంటే..?

హైదరాబాద్‌లో 12 గ్రుడ్ల రిటైల్ ధర రూ.88 వద్ద ఉండగా.. విజయవాడ జోన్ పరిధిలో రూ.80గా కొనసాగుతున్నాయి.

ధరల పెరుగుదలకు కారణాలు..

క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకలు దగ్గర పడుతుండటంతో మార్కెట్‌లో మాంసానికి డిమాండ్ విపరీతంగా పెరుగనుంది. ఎల్నినో వల్ల కోళ్లకు పెట్టే దానా ఖర్చులు విపరీతంగా పెరిగాయి. మొక్కజొన్న, నూకల ధరలు గత ఏడాదితో పోలిస్తే దాదాపు రెట్టింపయ్యాయి. గత ఏడాది కిలో రూ.18 ఉన్న మొక్కజొన్న ధర ఇప్పుడు ఏకంగా రూ.34కి చేరుకుంది. ఇది డిసెంబర్ నాటికి రూ.40 చేరుతుందని చెబుతున్నారు. అలాగే కిలో రూ.14 నుంచి రూ.15 ఉన్న నూకల ధర ప్రస్తుతం 31 నుంచి 32 రూపాయలకు ఎగబాకింది. దీంతో పౌల్ట్రీ రైతులకు ఖర్చు పెరగడంతో ధరలు పెంచేందుకు సిద్ధమవుతున్నారు. ఖర్చులు పెరగడం వల్ల డిసెంబర్, జనవరి నాటికి పౌల్ట్రీ ఉత్పత్తి ఏకంగా 20 శాతానికిపైగా తగ్గిపోతుందని వ్యాపారులు చెబుతున్నారు. ఒకవైపు దానా ధరల మంట, మరోవైపు పడిపోయిన ఉత్పత్తి వంటివి చికెన్, కోడిగుడ్ల ధరలను పెంచనున్నాయి. దీంతో ఇది సామాన్యుడి కంచంపై పడనుంది. ఇప్పటికే కూరగాయల ధరలు, పప్పుల ధరలు ఆందోళన కలిగిస్తుండగా.. ఇప్పుడు కోడిగుడ్లు, చికెన్ ధరలు కూడా పెరిగే సామాన్యుడిపై పెను భారం పడనుంది.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

బిగ్ బాస్ వల్ల నాకు ఏం ఉపయోగం లేదు



సినిమా అవకాశాల కోసం ఎన్నో ప్రయత్నాలు.. వ్యక్తిగత జీవితంలో ఒడిదొడుకులు.. ప్రేమలో ఎదురైన చేదు అనుభవాలు.. బిగ్ బాస్ తర్వాత కెరీర్‌లో వచ్చిన మార్పులు.. ఇలా నటి ఇనయా సుల్తానా ఓ ఇంటర్వ్యూలో తన జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. సినీ పరిశ్రమలో అవకాశాల కోసం తాను పడిన కష్టాలను వివరిస్తూనే, తన బ్రేకప్‌కు గల కారణాలను కూడా బయటపెట్టారు. అంతేకాదు, బిగ్ బాస్ షో తర్వాత తన పారితోషికం తగ్గిపోయిందని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇంతకీ ఇనయా సుల్తానా ఏయే విషయాలను పంచుకున్నారంటే.. సినిమా ఇండస్ట్రీలో అవకాశాలు సంపాదించడం అంత సులభం కాదని ఇనయా సుల్తానా తెలిపారు. అవకాశాల కోసం పలువురిని స్వయంగా కలవాల్సి వచ్చిందని, కొన్నిసార్లు చిన్న చిన్న పాత్రలు చేయడానికి కూడా సిద్ధపడ్డానని గుర్తుచేసుకున్నారు. ఇండస్ట్రీలో మనుషులను హ్యాండిల్ చేయగల సామర్థ్యం తనకు ఉందని, మీడియా కూడా తనకు ఎంతో కొంత అండగా నిలిచిందని చెప్పారు. తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ గత ప్రేమ వ్యవహారంపై ఇనయా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు వస్తున్న పేరు, ఫేమ్, సినిమా అవకాశాలను మాజీ ప్రియుడు తట్టుకోలేకపోయేవాడని తెలిపారు. అతడి అసూయే తమ బ్రేకప్‌కు ప్రధాన కారణమని వెల్లడించారు.తన సోషల్ మీడియా ప్రొఫైల్‌లో గతంలో మాదిరిగా ఫొటోషూట్ చిత్రాలు కనిపించవని పేర్కొన్నారు. ప్రస్తుతం తాను చేస్తున్న సినిమా ప్రాజెక్టుల గురించి కూడా బయటకు చెప్పడం లేదని ఇనయా వెల్లడించారు. ప్రాజెక్టుల వివరాలు ముందుగానే పంచుకుంటే దిష్టి తగులుతుందనే భయం ఉందని, అందుకే సినిమాల విషయాలను గోప్యంగా ఉంచుతున్నట్లు తెలిపారు.తదుపరి ప్రాజెక్టుల వివరాలను వెల్లడిస్తాననే సంకేతాలిచ్చారు.

బలగం సినిమా ఆడిషన్‌కు వెళ్ళినప్పుడు దిల్ రాజు చెప్పిన మాటకు షాక్ అయ్యా.!



తెలుగు సినీ ప్రేక్షకులకు బాలనటిగా పరిచయమైన కావ్య కళ్యాణరామ్, తన అద్భుతమైన నటనతో ప్రస్తుతం కథానాయికగా దూసుకుపోతున్నారు. ఇటీవల విడుదలైన మసూద అలాగే బలగం వంటి చిత్రాలతో విజయాలను సొంతం చేసుకున్న కావ్య, తన సినీ ప్రయాణం, చిత్రాల ఎంపిక, వ్యక్తిగత విషయాల గురించి ఓ ఇంటర్వ్యూలో అనేక ఆసక్తికర విషయాలను వెల్లడించారు. చిన్నతనంలోనే సినీరంగ ప్రవేశం చేసిన కావ్య, అప్పటి టాప్ హీరోలతో కలిసి నటించి మంచి గుర్తింపు పొందారు.ఇప్పుడు కూడా క్రేజ్ ఉన్న హీరోలతో పనిచేశారని ఇంటర్వ్యూలో ప్రియదర్శి గుర్తు చేశారు. పెద్దయ్యాక తిరిగి సినిమాల్లోకి రావాలని నిర్ణయించుకున్నప్పుడు, ఆమె మొదట ప్రముఖ దర్శకుడు కె. రాఘవేంద్ర రావు గారిని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయనను గురూజీ అని పిలిచే కావ్య, రాఘవేంద్ర రావు గారు తనకు సొంత మనిషిలా భావించి సినీ రంగం గురించి జాగ్రత్తలు చెప్పారని పేర్కొన్నారు. “ఈ ఫీల్డ్ చాలా కష్టం, చిన్నప్పటిలాగా కాదు. మంచి సినిమాలు చూసి చెయ్యి. పది సినిమాలు చేయనవసరం లేదు, చేసిన ఒకటి, రెండు బాగా చెయ్యి. చదువుకున్నావు, అది వదలద్దు” అని ఆయన ఇచ్చిన సలహా తనకెంతో ముఖ్యమని కావ్య తెలిపారు.ఇప్పుడు కూడా క్రేజ్ ఉన్న హీరోలతో పనిచేశారని ఇంటర్వ్యూలో ప్రియదర్శి గుర్తు చేశారు. పెద్దయ్యాక తిరిగి సినిమాల్లోకి రావాలని నిర్ణయించుకున్నప్పుడు, ఆమె మొదట ప్రముఖ దర్శకుడు కె. రాఘవేంద్ర రావు గారిని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయనను గురూజీ అని పిలిచే కావ్య, రాఘవేంద్ర రావు గారు తనకు సొంత మనిషిలా భావించి సినీ రంగం గురించి జాగ్రత్తలు చెప్పారని పేర్కొన్నారు. “ఈ ఫీల్డ్ చాలా కష్టం, చిన్నప్పటిలాగా కాదు. మంచి సినిమాలు చూసి చెయ్యి. పది సినిమాలు చేయనవసరం లేదు, చేసిన ఒకటి, రెండు బాగా చెయ్యి. చదువుకున్నావు, అది వదలద్దు” అని ఆయన ఇచ్చిన సలహా తనకెంతో ముఖ్యమని కావ్య తెలిపారు.మసూద చిత్రాన్ని అంగీకరించడానికి గల కారణాన్ని వివరిస్తూ, కథే తనను ఆకట్టుకుందని కావ్య తెలిపారు. దిల్‌రాజ్ సమర్పణలో స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈ చిత్రంలో, మళ్ళీ రావా మరియు ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ వంటి మంచి సినిమాలు నిర్మించిన వారిపై నమ్మకంతోనే తాను సినిమాను ఒప్పుకున్నానని చెప్పారు.

ఈ వారం థియేటర్లలో 10 కొత్త సినిమాలు



దీపావళి కానుకగా రిలీజైన రామాయణ, సీన్ సినిమాలు సూపర్ హిట్ టాక్ తో రన్ అవుతున్నాయి. అయితే ఈ వారం కూడా భారీగా సినిమాలు థియేటర్లలో సందడి చేయనున్నాయి. ఇట్లు అర్జున, గోట్(+.ా-ూా.ం), భోగి, మాయ లేడీ, డార్క్ చాక్లెట్, దొంగ నా కొడుకు, చంద్రయాన్, జింగో పెన్, అ, టాల్కమ్ పౌడర్.. ఇలా దాదాపు 10 కు పైగా సినిమాలు వెండితెరపై సందడి చేయనున్నాయి. మరోవైపు ఓటీటీలోనూ పెద్ద ఎత్తున సినిమాలు స్ట్రీమింగ్ కు రాబోతున్నాయి. దసరాకు థియేటర్లలో రిలీజైన సినిమాలన్నీ ఈ వారంలోనే ఓటీటీలోకి వచ్చే అవకాశముంది. జైలర్ 2, రణబాలి స్ట్రీమింగ్ డేట్స్ సినిమాల స్ట్రీమింగ్ డేట్స్ ఖరారు కాగా క్రేజీ కల్యాణం కూడా ఈ వీకెండ్ లోనే స్ట్రీమింగ్ కు వచ్చే ఛాన్స్ ఉంది. వీటితో పాటు దాయిరా, వైబ్, పరివారిక్ మనురంజన్ లాంటి డబ్బింగ్ చిత్రాలు.. పుష్పక విమానం అనే తెలుగు సిరీస్ ఉన్నంతలో చూడాలనే ఆసక్తి కలిగిస్తున్నాయి. మరి ఈ వారంలో ఏయే సినిమా ఏయే ఓటీటీలో వస్తుందో తెలుసుకుందాం రండి.నెట్‌ఫ్లిక్స్‌ద గుడ్ లాయర్ (ఫ్రెంచ్ సినిమా) -- నవంబర్ 09ద బాడీ (ఇంగ్లిష్ వెబ్ సిరీస్) -- నవంబర్ 11నెవర్ సరండర్ (ఇండోనేసియన్ సినిమా) -- నవంబర్ 12మిరాకిల్స్ ఆఫ్ ఈఆర్ (కొరియన్ వెబ్ సిరీస్) -- నవంబర్ 12దాయిరా (హిందీ మూవీ) -- నవంబర్ 13రణబాలి (తెలుగు సినిమా) -- నవంబర్ 13హార్ట్ ల్యాండ్ (కెనడియన్ వెబ్ సిరీస్) -- నవంబర్ 13కంక్ ఆన్ సినిమా (ఇంగ్లిష్ మాక్యుమెంటరీ) -- నవంబర్ 15అమెజాన్ ప్రైమ్ వీడియోజైలర్ 2 (తెలుగు డబ్బింగ్ సినిమా) -- నవంబర్ 12వైబ్ (హిందీ చిత్రం) -- నవంబర్ 13జియో హాట్‌స్టార్పుష్పకవిమానం (తెలుగు వెబ్ సిరీస్) -- నవంబర్ 12స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్: ఆఫ్టర్ డార్క్ (హిందీ వెబ్ సిరీస్) -- నవంబర్ 13జీ5బ్లైండ్ గేమ్ (హిందీ సినిమా) -- నవంబర్ 11
బాంద్రా (తెలుగు డబ్బింగ్ మూవీ) -- నవంబర్ 13అఫ్రాతఫ్రీ (మరాఠీ చిత్రం) -- నవంబర్ 13మిర్గయ 1.5 (బెంగాలీ) -- నవంబర్ 13

ఆ హీరో మార్కెటింగ్ ప్లాన్ అదిరిపోతుంది



ప్రస్తుత చిత్ర పరిశ్రమలోని ఆర్థిక, క్రియేటివ్ సవాళ్లపై ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన విశ్లేషణను ఓ ఇంటర్వ్యూలో వివరించారు. పెద్ద హీరోలు అధిక పారితోషికం తీసుకుంటూ, భారీ బడ్జెట్ చిత్రాలలోనే నటించాలనే ఒత్తిడిని ఎదుం్కొంటు న్నారని ఆర్జీవీ అభిప్రాయపడ్డారు. ప్రేక్షకులు వారి నుంచి అధిక అంచనాలను పెట్టుకోవడం దీనికి కారణం అన్నారు. ఉదాహరణకు, మన ఇండస్ట్రీ పెద్ద హీరోలు 127 అవర్స్ వంటి ప్రయోగాత్మక చిత్రం చేస్తే ప్రేక్షకులు రిసీవ్ చేసుకుంటారా.? అన్నది ప్రశ్నార్థకం. స్టార్‌డమ్ అంటే కేవలం నటుడి స్క్రీన్ ప్రజెన్స్ అని, కథ కంటే కాస్టింగ్ ఫ్యాక్టర్ ముఖ్యమని ఆర్జీవీ పేర్కొన్నారు.బాలీవుడ్ స్టార్ ఆమీర్ ఖాన్ అనుసరించిన వినూత్న మార్కెటింగ్ వ్యూహాన్ని వర్మ ప్రస్తావించారు. ఆమీర్ గజిని వంటి పెద్ద హిట్ తర్వాత, తారే జమీన్ పర్ వంటి చిన్న, ఆర్ట్-హౌస్ సినిమాను తక్కువ బడ్జెట్‌తో నిర్మించి, దానిని గజిని అమ్మిన ధరలో 10వ వంతుకే అమ్మేశారు. ఈ లాజిక్ ప్రకారం, తక్కువ ధరలో అమ్మి, తక్కువ వసూళ్లు వచ్చినా సినిమా విజయం సాధించినట్లు అవుతుంది, దానివల్ల పెట్టుబడిపై రాబడి పెరుగుతుంది. ఇది భారతీయ సినీ పరిశ్రమలో చాలా మంది అనుసరించని లాజిక్ అని ఆర్జీవీ అన్నారు. భారీ బడ్జెట్ కారణంగా రాధే శ్యామ్ వంటి చిత్రాలు ఆశించిన విజయం సాధించలేదని, బాహుబలి మాత్రం నటులు హిందీ ప్రేక్షకులకు తెలియకపోయినా, భారీ విజువల్స్ కారణంగా విజయం సాధించిందని ఆయన తెలిపారు. ఆర్జీవీ తన సొంత చిత్రాలైన శివ, సత్యలను ఉదాహరణగా చూపుతూ, తనకు ఆనందం కలిగించిన కథలనే తక్కువ బడ్జెట్‌తో, వాస్తవిక లొకేషన్లలో, పక్కా ప్లాన్ తో తీశానని వివరించారు.సినిమాకు ఏం అవసరమో దానికే ఖర్చు చేశానని, డబ్బు ఆదా చేయాలనే ఉద్దేశ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. చిత్ర పరిశ్రమలో చాలా మందికి ఆడియన్స్ టేస్ట్ గురించి తక్కువ అవగాహన ఉంటుందని, ఒక సినిమా ఎందుకు హిట్ అవుతుందో లేదా ఫ్లాప్ అవుతుందో అర్థం చేసుకోలేరని ఆర్జీవీ అన్నారు. అలాగే చిల్డ్రన్ ఆఫ్ హెవెన్ అనే ఇరానియన్ చిత్రాన్ని ఇండియాలో తార రం పం పేరుతో రీమేక్ చేసిన విధానాన్ని వివరిస్తూ, అసలు సినిమా వెనుక ఉన్న ఉద్దేశ్యం (“పిల్లల కోసం సినిమా తీయడం”) మారిపోయి, వ్యాపార లాభాల కోసం ప్రయత్నించినప్పుడు ఎలాంటి నష్టాలు సంభవిస్తాయో ఆర్జీవీ ఉదహరించారు. హానెస్టీ అలాగే మెయిన్ పాయింట్ నుంచి డైవర్ట్ అవ్వడం వల్ల చిత్రనిర్మాతలకు నష్టం వాటిల్లుతుందని ఆయన చెప్పారు. విభిన్న చిత్రాలు విజయం సాధిస్తుండటాన్ని బట్టి, ప్రేక్షకులు ఏదైనా చూస్తారని

ఇది కదా ఫ్యాన్స్‌కు కావాల్సింది.. ఎన్టీఆర్-అనిల్ రావిపూడి క్రేజీ కాంబో.. నవ్వుల విందుకు రంగం సిద్ధం!



టాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన కాంబినేషన్‌కు తెరలేచింది. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కలిసి ఓ సినిమా చేయబోతుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటివరకు ఈ ఇద్దరి కాంబినేషన్‌లో సినిమా రాకపోవడంతో ఈ ప్రాజెక్ట్‌పై సినీ ప్రేక్షకుల్లో అంచనాలు పెరుగుతున్నాయి. తాజాగా ఎన్టీఆర్ ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. అనిల్ రావిపూడితో కలిసి దిగిన ఫొటోను షేర్ చేస్తూ ‘నవ్వుల విందు సిద్ధమవుతోంది’ అంటూ ఆసక్తికరమైన క్యాప్షన్ ఇచ్చారు. దీంతో ఈ సినిమా పూర్తిస్థాయి ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందనే హింట్ ఇచ్చేశారు. ఈ చిత్రాన్ని ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌పై నందమూరి కల్యాణ్‌రామ్ నిర్మించనున్నారు. మరోవైపు అనిల్ రావిపూడి కూడా ఈ కాంబినేషన్‌పై స్పందిస్తూ.. ఎన్టీఆర్‌తో సినిమా చేయాలనే కోరిక ఎప్పటి నుంచో ఉందని తెలిపారు. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుందనే అర్థం వచ్చేలా సరదాగా అంటూ పోస్ట్ చేశారు.ప్రస్తుతం తారక్ భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ‘డ్రాగన్’ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం పూర్తయిన తర్వాత ఎన్టీఆర్ చేయబోయే సినిమా ఏదనే విషయంపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో అనిల్ రావిపూడితో సినిమా ప్రకటన రావడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రశాంత్ నీల్ సినిమాతో యాక్షన్ మోడ్‌లో కనిపించనున్న తారక్.. అనిల్ రావిపూడి దర్శకత్వంలో మాత్రం తనలోని కామెడీ టైమింగ్‌ను మరోసారి చూపించే అవకాశం ఉంది. అనిల్ సినిమాల్లో కామెడీ, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో పాటు హీరో ఎలివేషన్స్‌కు కూడా ప్రత్యేక స్థానంచూపించే అవకాశం ఉంది. అనిల్ సినిమాల్లో కామెడీ, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో ఉంటుంది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్‌ను ఆయన ఎలా చూపించబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది.ఇదిలా ఉంటే ఇప్పటికే ఎన్టీఆర్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఓ భారీ పౌరాణిక నేపథ్య చిత్రం తెరకెక్కనుందనే వార్తలు వచ్చాయి. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులకు సమయం పట్టే అవకాశం ఉండటంతో, ఈలోపు మరో సినిమా చేయాలని ఎన్టీఆర్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

ఆ సమస్య వాళ్ళ కొన్ని సంవత్సరాలు డిప్రెషన్ లోకి వెళ్లా



నటి బిందు మాధవి తన సినీ ప్రస్థానం, వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లు, ముఖ్యంగా ప్రేమ విషయంలో డిప్రెషన్‌తో పోరాడిన అనుభవాలు, మరియు తెలుగు చిత్ర పరిశ్రమకు తిరిగి రావాలనే తన ఆశయాలను ఇండియాగ్లిట్జ్ తెలుగుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆమె వెల్లడించిన విషయాలు సినీ ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. మోడల్‌గా తన కెరీర్‌ను ప్రారంభించిన బిందు మాధవి, మొదట చెన్నైకి వెళ్లి మోడలింగ్ చేశారు. ఆ తర్వాత సెగ అనే సినిమా ద్వారా ఆమె సినీ రంగ ప్రవేశం చేశారు.తెలుగులో ఆవకాయ్ బిర్యానీ చిత్రం ఆమెకు ఒక బ్రేక్ అని చెప్పవచ్చు. ఈ సినిమా తర్వాత ఆమె హైదరాబాద్‌కు షిఫ్ట్ అయ్యారు, ఆమె తండ్రి ప్రభుత్వ ఉద్యోగి కావడంతో గుంటూరు, విజయవాడలో పనిచేసేవారు. బిందు మాధవి హైదరాబాద్‌లో స్థిరపడాలని భావించడంతో ఆమె తండ్రి కూడా ట్రాన్స్‌ఫర్ చేయించుకొని వచ్చారు. అయితే, తెలుగులో ఆమె ఆశించిన స్థాయిలో సరైన పాత్రలు లభించలేదు. కేవలం పక్కన నిలబడటం, నవ్వడం, ఒక పాటలో కనిపించడం వంటి పాత్రలే వస్తూ ఉండేవని, వాటి పట్ల తనకు ఆసక్తి లేదని ఆమె స్పష్టం చేశారు. అవకాశాలు బ్రేక్ తీసుకోవాల్సి వచ్చింది. దీనికి గల కారణాలను వివరిస్తూ, ఆమె వ్యక్తిగత సమస్యల కారణంగా డిప్రెషన్‌తో బాధపడినట్లు తెలిపారు.అప్పుడు తనకు వచ్చిన అవకాశాలతో తాను సంతృప్తిగా లేనని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆవె తిరిగి చెన్నైకి వెళ్లి అక్కడ ఆడిషన్స్ ఇచ్చి తమిళ చిత్రాలలో అవకాశాలు సంపాదించారు. తమిళంలో తనకు లభించిన పాత్రలతో ఆమె సంతోషంగా ఉన్నానని పేర్కొన్నారు. అయితే, తమిళంలో కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడే ఆమె సుమారు మూడు నుండి నాలుగు సంవత్సరాలు బ్రేక్ తీసుకోవాల్సి వచ్చింది. దీనికి గల కారణాలను వివరిస్తూ, ఆమె వ్యక్తిగత సమస్యల కారణంగా డిప్రెషన్‌తో బాధపడినట్లు తెలిపారు.

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224